జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 08 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 123 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: అష్టమి - 12:24:15 వరకు నక్షత్రంరేవతి - 16:01:03 వరకు కరణంకౌలవ - 12:24:15 వరకు, తైతిల - 23:37:15 వరకు పక్షంకృష్ణ యోగంఅతిగణ్డ - 12:37:21 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత

**రెండు నౌకలపై ఇరాన్ మిస్సైల్ దాడి**

టెహ్రాన్,జూలై 7(ప్రజాజ్యోతి): హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ రెవల్యూషనరీ కార్ప్స్ గార్డ్స్ దాడులు చేసింది. రెండు

మిగతా1 2లో..

## ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారిగా విద్యాసాగర్

**చార్జ్ అప్పగించిన దివ్య దేవరాజన్**

హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి సమక్షంలో సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారిగా కే.విద్యాసాగర్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు

మిగతా 2లో..

# చర్చకు సిద్ధమా?

## కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ

- కేసీఆర్ సరేనంటే.. ఎంత సమయమైనా కేటాయిస్తాం
- కేసీఆర్ వాదన సరైనదయితే ..ప్రాజెక్ట్ నిర్వహణ అప్పగిస్తాం
- కాళేశ్వరం కమీషన్ల ప్రాజెక్ట్ అన్న సీఎం రేవంత్ రెడ్డి
- నిపుణుల సలహాలు పక్కన పెట్టడంతోనే సమస్యలు
- కేటీఆర్, హరీష్ రావులు ఆర్థిక ఉగ్రవాదులని విమర్శలు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ విమర్శలు

మేడిగడ్డను పట్టించుకోకపోవడం వల్ల 2023లో కాళేశ్వరం పిల్లర్లు కూలాయని సీఎం వెల్లడించారు. బ్యారేజీల నిర్మాణానికి ముందు భూమిలో పరీక్షలు చేయలేదన్నారు. ఒక బ్యారేజీ నుంచి ఎత్తిపోస్తే మూడు బ్యారేజీలవి వరుసగా ఎత్తాలన్నారు. ఇసుక మేటలపై నిర్మించడం వల్ల నిల్వ చేసిన నీటి ఒత్తిడికి బ్యారేజీ కుంగిందని వెల్లడించారు. నాలుగు పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుందని కేసీఆర్ అంటున్నారని తెలిపారు. గోదావరి జలాల ఎత్తిపోతలకు మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటిదని ప్రస్తావించారు. వెన్నుపూస దెబ్బతింటే చేసేదేమీ ఉండదని సీఎం అన్నారు. నీళ్లు అలా వస్తే ఇలా పోతాయన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి మూడేళ్లలో కట్టిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు.



హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు లెటర్ రాస్తే.. అప్పుడే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ పెడదామని, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఎంత సమయం మాట్లాడాలనుకుంటే అంత సమయం ఇస్తామని స్పష్టం చేశారు. ఒకవేళ కేసీఆర్ వాదనలో బలముందని రుజువైతే.. రాబోయే మూడేళ్ల పాటు కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ల బాధ్యతను, మేజర్ కాంట్రాక్ట్‌ను కేసీఆర్‌కే అప్పగిస్తామని.. ఆయన ఇష్టం వచ్చిన వాళ్లకు ఆ కాంట్రాక్ట్ ఇచ్చుకోవచ్చంటూ సంచలన సవాల్ చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లను 'ఆర్థిక ఉగ్రవాదులుగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. కేసీఆర్ కట్టిన ఇతర ప్రాజెక్టులను, ప్రజాభవన్, సెక్రటేరియట్లను తాము వాడుతున్నామని.. కానీ, కాళేశ్వరం విషయంలో గత ప్రభుత్వం ఏమీ చేయకపోవడం వల్లే అది నిరుపయోగంగా మారిందని మండిపడ్డారు. ప్రస్తుతానికి బ్యారేజీల్లో నీళ్లు నింపి ఎత్తిపోయాలని ఏ ఎక్స్‌పర్ట్స్ కమిటీ కూడా చెప్పలేదని రేవంత్ గుర్తుచేశారు. ఒకవేళ మిగతా 2లో..



## ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యం

- రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా అడుగులు
- పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్
- సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేరేందుకు ఉపయుక్తం
- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆన్‌లైన్‌లోనే జీతాలు
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): పరిపాలనలో మరింత పారదర్శకతకు డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని ఆదేశించారు. మంగళవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తూ 'డిజిటల్ గవర్నెన్స్' దిశగా చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారులకు చేర్చేందుకు ఈ విధానం మిగతా 2లో..

## తెలంగాణ అభివృద్ధిలో మహిళలు, పిల్లలదే కీలక పాత్ర

- మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని
- గర్భిణీల నుంచి పిల్లలకు 6 ఏళ్లు వచ్చే వరకు పౌష్టికాహారం
- నాచారంలో బాలామృతం ప్లాంట్ ప్రారంభంలో సీఎం రేవంత్

హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): తెలంగాణ సమాజ అభివృద్ధిలో మహిళలు, పిల్లల పాత్రే అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. నాచారంలో 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన మిగతా 2లో..



## ప్రధాని మోడీకి అరుదైన గౌరవం

**ఇండోనేషియా అత్యున్నత పురస్కారం**

న్యూఢిల్లీ,జూలై7(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ వేదికపై మరో అరుదైన గౌరవం దక్కింది. ఇండోనేసియా దేశం తమ అత్యున్నత పౌర పురస్కారమైన 'బింటాంగ్ ఆదిపూర్ణ రిపబ్లిక్ ఆఫ్ ఇండోనేసియా'అవార్డును ప్రధాని మోదీకి ప్రకటించింది. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, ద్వైపాక్షిక సంబంధాలను మిగతా 12లో..

## సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు

**182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం**

సింగరేణికి రూ.75 వేల కోట్ల ఆదాయం
కేంద్ర సహాయక మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,జూలై7(ప్రజాజ్యోతి): తాడిచర్ల-2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోదీ అంగీకరించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల-2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40-50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చన్నారు. 'ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 30-35 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల-2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా' అని కిషన్‌రెడ్డి

మిగతా 2లో..



## కడియంపై క్రమశిక్షణ చర్య తీసుకోవాల్సిందే

- నాకు తెలియకుండా ఎలా సమీక్షలు చేపడతారు
- మంత్రిగా తన శాఖలో జోక్యం చేసుకోవడం ఏమటి
- సీఎం రేవంత్‌కు లేఖ రాసిన మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీరుపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న నన్ను , నా కార్యాలయాన్ని పూర్తిగా విస్మరించి, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మిగతా 12లో..

## రాజ్యాధికారంతోనే విశ్వకర్మల మనుగడ

- రాష్ట జనాభాలో నాలుగైదు శాతం ఉన్నా విస్మరిస్తారా..?
- మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదన్ చారి ధ్వజం
- రౌండ్ టేబుల్ సమావేశంలో 6 తీర్మానాలు ఆమోదం




హైదరాబాద్ (మెట్రో న్యూస్): విశ్వబ్రాహ్మణులు ఒక శక్తిగా ఎదగాలని, రాజ్యాధికారంలో వాటా చేజిక్కించుకోవాలని శాసనమండలిలో ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి పిలుపునిచ్చారు. రాజ్యాధికారంతోనే ఏ కులానికైనా గుర్తింపు, మనుగడ ఉంటాయన్నారు. ఐదు వృత్తులను వేర్వేరు కులాలుగా చూపెట్టి... విశ్వకర్మ జాతి జనాభాను తక్కువ చేసి చూపెట్టడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం

మిగతా 12లో..

## 38మందికి ఉరి

- గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు
- 2008 వరుస బాంబు పేలుళ్ల కేసులో 38మందికి ఉరి
- మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపు
- ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు



అహ్మదాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది. ఈ కేసులో దాఖలైన అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది 2008, జులై 26న మిగతా 2లో..

## ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

- రూ.360 కోట్లతో రెవెన్యూ శాశ్వత భవనాలు
- 10 ఆర్డీవో,107 తహశీల్దార్, 53 సబ్ రిజిస్ట్రార్ భవనాల నిర్మాణం

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో రెవెన్యూ పరిపాలనను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు ఆధునిక, గౌరవప్రదమైన సేవలు అందించాలనే లక్ష్యంతో దశలవారీగా తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మిగతా 12లో..

# సంపాదకీయం

## జనాభా పెరిగితే తట్టుకోగలమా ?

ఎన్నికల ముందు నేతలు ఇచ్చే హామీలన్నీ ఓట్ల కోసం అని ప్రజలు గుర్తించనంత వరకు ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతూనే ఉంటుంది. అధికారంలోకి వచ్చాక సొంత ఎజెండాతో సాగుతారు. ఓట్ల కోసం తప్ప ప్రజలపై లేదా రాష్ట్రం, దేశంపై ప్రేమతో ఏ రాజకీయ నాయకుడు పనిచేయరని గుర్తించాలి. ఎపిలో చంద్రబాబు జనాభా విషయంలో చేస్తున్న విన్యాసం ఇదే. కేవలం మైనార్టీ ఓట్లను గంపగుత్తగా లాగేసేం దుకు అధికా జనాభా కావాలి, పిల్లను కనండి, డబ్బులు ఇస్తాను అంటున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి తక్షణం 5వేల సాయం ప్రకటించారు. మరి లోకేశ్ ఒక్క పిల్లాడితోనే ఎందుకు సరిపుచ్చాడు. ఆయనకు ఈ నియమం వర్తించదా? చంద్రబాబు ఇంట్లోనే ఈ పద్దతి లేనప్పుడు రాష్ట్రానికి ఎందుకు అంటగట్టాలన్నది ప్రజలు ఆలోచన చేయాలి. ఇందులో ఏదో మతలబు లేకుండా చంద్రబాబు ప్రకటించరని గుర్తించాలి. ఇకపోతే ఎపిలో అనేక సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. సాయికృష్ణ అనే వ్యక్తిని పోలీసులు తీసుకుని వెళ్లి మాయం చేస్తే అతీగతీ లేదు. ఓ చిన్నారి తప్పిపోతే దిక్కులేదు. రేప్‌లు జరుగుంతుంటే అడిగేవారు లేరు. కేవలం అమరావతి ఒక్కటే ఇప్పుడు లక్ష్యంగా బాబు పాలన సాగిస్తున్నాడు. ఇప్పటికే 33 వేల ఎకరాలు సేకరించినా ఇంకా భూమి కావాలంటూ రైతులను వేధిస్తున్నారు. భూములు ఇచ్చిన వారికి సక్రమంగా ప్లాట్లు ఇచ్చి వారిని సంతోషంగా ఉంచడం లేదు. కేవలం రియల్ వ్యాపారం లక్ష్యంగా బాబు పాలన సాగుతోందని వైసిపి ఆరోపణలు చేస్తోంది. ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తున్నారని జగన్ విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరచిన పాలకులు అధికారంలోకి రాగానే తమ సొంత ఎజెండా అమలు చేస్తుంటారు. ఇలా ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఎన్నో హామీలు ఇస్తారు. ఉద్యోగాలు, అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, అవినీతి నిర్మూలన వంటి అంశాలపై గొప్ప గొప్ప ప్రకటనలు చేస్తారు. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత వాటిలో చాలా హామీలు మరుగున పడిపోతాయి. అవినీతి అన్నది కేవలం ఉద్యోగులకే పరిమితం అయ్యింది. వారు లంచం తీసుకుంటే పట్టేస్తున్నారు. అలా పట్టుకుంటున్న వారి సంఖ్య ఒక్కశాతం కూడా ఉండదేమో. లంచం లేనిదే పని జరగడం లేదు. లంచాల కోసమే ఉద్యోగాలు ఇచ్చారేమో అనుకోవాలి. ఇకపోతే ఇప్పటికే దేశం అధిక జనాభాతో సతమతం అవుతోంది. ఉన్న జనాభాకు సరిపడా తిండిపెట్టలేక పోతున్నాం. కనీస వసతులు కల్పించలేకపోతున్నాం. విద్య,వైద్యం అందించలేకపోతున్నాం. దేశం అభివృద్ధి చెందాలంటే కనీస వసతులు కలగాలి. పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రజలు కూడా తమ హక్కులతో పాటు బాధ్యతలను విస్మరించకూడదు. ఒకవైపు జవాబుదారీ పాలన, మరోవైపు బాధ్యతగల పౌరసమాజం ఉంటేనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. మనం ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే, పాలిస్తే నష్టపోయేది రాష్ట్రమే. నష్టం జరిగేది ప్రజలకే తప్ప పాలకులకు కాదు. భారతదేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఎదిగింది. 145 కోట్ల జనాభాతో సతమతమవుతోంది. యువశక్తి, సహజ వనరులు, మేథో సంపత్తి, సాంకేతిక నైపుణ్యం వంటి అనేక బలాలు మనకు ఉన్నా, అడుక్కు తిన్నట్లుగా ప్రజల జీవితాలు సాగుతున్నాయి. విద్య, ఆరోగ్యం, పారిశుద్ధం, పర్యావరణం వంటి విషయాల్లో వెనకబడి ఉన్నాం. అవినీతి ఊడలు దిగుతోంది. దీనికి కారణం కేవలం పాలకుల వైఫల్యమే కాదు, ప్రజల నిర్లక్ష్యం కూడా ఓ కారణంగా చూడాలి. మనకెందుకులే అనుకుంటే ఇలాగే సాగదీస్తారు. దేశాభివృద్ధి అంటే కేవలం ప్రభుత్వ పథకాలు, భారీ ప్రాజెక్టులు మాత్రమే కాదు. ప్రతి పౌరుడి బాధ్యతా యుతమైన పాత్ర పోషించాలి. ప్రజాస్వామ్య దేశంలో పౌరస్పృహ లేకపోతే పాలకులు మనలను ఏమారుస్తారని గుర్తించాలి. ప్రజల సమస్యల కంటే రాజకీయ ప్రయోజనాలు, అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న తీరును చూస్తున్నాం. అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే తరహా పాలన సాగుతోంది. ఆదాయాలను మించి ఖర్చు చేస్తున్నారు. రాజకీయ నేతల జీత భత్యాలు తడిసి మోపెడు అవుతున్నాయి. సంపాదనే ధ్యేయంగా కొందరి పాలకుల ప్రధాన లక్ష్యంగా మారుతోంది. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రజలే ఇస్తారు. కాబట్టి ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం పాలకుల విధి. ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయరాదు. కానీ నిత్యం జరుగుతున్నది దుర్వినియోగం తప్ప మరోటి కాదు. ప్రజల సమస్యలను వినడం, తెలుసుకోవడం, అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా చూడడం అన్నది జరగడం లేదు. పాలనలో జవాబుదారీతనం లేకుండా పోతోంది. ఎన్నికల రోజున బలవంతంగా ఓటు వేసి ఐదేళ్లు మౌనంగా ఉండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది మన కర్తవ్యాన్ని విస్మరించయడమే అవుతుంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రభుత్వ పనితీరును పరి శీలించడం, తప్పులను ఎత్తి చూపడం, మంచి కార్యక్రమాలను ప్రోత్సహించడం ప్రతి పౌరుడు బాధ్యతగా గుర్తించాలి. అధిక జనాభాతో సతమతం అవుతున్న మనం కనీస సౌకర్యలు లేనప్పుడు జనాభాను పెంచాలన్న పిలుపును వ్యతిరేకించాలి. ఉన్న పౌరులకు ఎలాంటి సౌకర్యాలు ఇస్తున్నారో అడగాలి. గర్భిణీలకు కనీస డెలివరీ సరిపడా ఆస్పత్రులు, వసతులు లేవన్న విషయం పాలకులకు గుర్తు చేయాలి. జనాభా పెరుగుదల అనర్థా హేతవు తప్ప అభివృద్ధి కాదని గుర్తిస్తే మంచిది.

# 38మందికి ఉరి

మొదటిపేజీ తరువాయి..

అహ్మదాబాద్‌లో కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 చోట్ల బాంబు దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 56 మంది మరణించగా, 246 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248 సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది. . 38 మందికి మరణశిక్ష, 11




మందికి జీవితఖైదు విధిస్తూ 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమర్థించింది. కిందికోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. ఈ పేలుళ్లలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడినవారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మార్చి 31, 2027లోగా పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని పేర్కొంది. నిషేధిత ఇండియన్ ముజాహిదీన్ , సిమి ఉగ్రవాద సంస్థల కుట్రను ప్రాసిక్యూషన్ నిరూపించగలిగింది. దేశద్రోహం, హత్య నేరాలతో పాటు కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా' కింద దోషులుగా న్యాయస్థానం తేల్చింది. కాగా, దేశ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో 38 మందికి ఉరిశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం.2008 జులై 26న అహ్మదాబాద్‌లో 21 చోట్ల జరిగిన వరుస పేలుళ్లలో 56 మంది ప్రాణాలు కోల్పోయారు. 246 మంది గాయపడ్డారు. నగరవ్యాప్తంగా ఆసుపత్రులు సహా పలుచోట్ల పేలుళ్లు జరగ్గా రెండ్రోజుల తర్వాత సూరత్ లోనూ బాంబులు గుర్తించారు. ఇక పేలుళ్ల శబ్దాలకు సమీపంలో ఉన్నవారు కొంతకాలం వినికిడి శక్తి కోల్పోయారు. దర్యాప్తులో భాగంగా అహ్మదాబాద్ నగర నేరవిభాగం 100 మందిని నిందితులుగా పేర్కొంది. 78 మందిపై విచారణ చేపట్టింది. 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో 49 మందిని దోషులుగా నిర్ధరించింది. 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. అప్రూవర్‌గా మారిన ఒక నిందితుడికి క్షమాభిక్ష ప్రసాదించింది. తొలుత ఇచ్చిన వాంగ్మూలాలు ఉపసంహరించుకున్న మరో నలుగురు అప్రూవర్ల కు శిక్ష విధించింది. 2002లో జరిగిన గోధ్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు నాడు వార్తలు వచ్చాయి. తర్వాత ఇండియన్ ముజాహిదీన్ బాధ్యత ప్రకటించుకుంది. ఈ కేసు విచారణ సమయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 24 మంది నిందితులు టన్నెల్ తవ్వి జైలు నుంచి తప్పించుకునేందుకు యత్నించారు. అయితే ఆ కుట్రను పోలీసులు భగ్నం చేశారు.

# సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. 39 వర్కింగ్ మైన్స్‌లో 21 అండర్ గ్రౌండ్ మైన్స్, 18 ఓపెన్ కాస్ట్ మైన్స్ ఉన్నాయని.. సుమారు 6 నుంచి 8 జిల్లాల్లో సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయని అన్నారు. లక్షలాది ప్రజల గుండెచప్పుడు సింగరేణి అని వెల్లడించారు. సింగరేణికి సంబంధించిన మేజర్ మైనింగ్ ప్రాజెక్టుల ఎన్విరాన్మెంటల్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను వేగవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ సింగరేణి కార్మికులు భాగస్వాము లయ్యారని తెలిపారు.




కార్మికుల ధైర్యాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. ఒడిశాలో నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. సింగరేణి పురోగతికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు గనుల వేలంలో పాల్గొనేలా సింగరేణి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయన్నారు. 30 నుంచి 35 సంవత్సరాలకు సరిపోయే బొగ్గు ఉందని తెలిపారు. ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం సింగరేణికి లభించిందని.. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు కేటాయించామని కిషన్ రెడ్డి తెలిపారు. తాడిచర్ల-2 బొగ్గు గనులపై తుది నిర్ణయం తీసుకున్నామన్నారు. దాదాపు 182 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్న ఈ బ్లాక్ ద్వారా.. ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దాదాపు 40 నుంచి 50 ఏళ్ల పాటు ఈ గని నుంచి బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీని ద్వారా మొత్తంగా రూ.64,000 కోట్లకు పైగా రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నేరుగా సింగరేణికి ఈ గని ఇవ్వడం ద్వారా ఆక్షన్ ప్రీమియం చెల్లింపు లేని కారణంగా ఆ సంస్థకు కనీసం రూ.2,550 కోట్లు మిగులుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి రాయల్టీ సహా వివిధ మార్గాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# చర్చకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి..

బలవంతంగా నీళ్లు నింపితే బ్యారేజీలు పూర్తిగా కూలిపోతాయని, భద్రాచలం నగరం మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్క నీరు తీసుకోకుండానే.. తాము అధికారంలోకి వచ్చాకవేల కోట్ల అప్పులు కట్టాల్సి వచ్చిందని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నిపుణుల కంటే ఎవరు మంచి సలహాలు ఇచ్చినా తీసుకుంటామని, కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదని ఆయన అన్నారు. ప్రజా సొమ్ము గోదారి పాలు కాకుండా

చెప్పుకొచ్చారు. అయితే, మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ వరకు గోదావరి నీటిని తరలించాలని ఆనాడే వైఎస్ఆర్, కాంగ్రెస్ కృషి చేసిందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కమీషన్ల కోసం కేసీఆర్ ప్రాజెక్టు రీడిజైన్ చేశారని పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఇంజనీర్లు కాదని, మానిప్యులేటర్లని రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.



కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ప్రజాభవన్ వేదికగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆనాడే రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ అభ్యంతరం తెలిపిందని ఆయన తెలిపారు. కమిటీ నివేదికను కేసీఆర్ తొక్కిపెట్టారని పేర్కొన్నారు. తనకు నచ్చినట్లు రిపోర్టు వచ్చేలా బాధ్యతలను వ్యాప్కోస్‌కు అప్పగించారని సీఎం రేవంత్ ఆరోపించారు. రూ.38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచారని సీఎం రేవంత్ విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు. ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా ఆనాడు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును తలపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమలకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుగా ఆనాడు నామకరణం చేశారని, 16 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అబద్దాలతో మభ్యపెట్టడమే వారిద్దరి నైపుణ్యమని ఎద్దేవా చేశారు. అబద్దాలు చెప్పడంలో వారికి వారే సాటి అని మండిపడ్డారు. ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు చేరిందని కాగ్ తెలిపిందన్నారు. అబద్దాల రావుల మాటలను నాటి గవర్నర్ నమ్మారని రేవంత్ చెప్పుకొచ్చారు. డబ్బులు కొల్లగొట్టాలన్న ఆశతో ప్రాజెక్టును ప్రారంభించారని ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకొచ్చి యజ్ఞాలు చేశారని విమర్శించారు. కట్టిన ఏడాదిలోపే మేడిగడ్డ కుంగిపోయిందని, నాటి ప్రాజెక్టు ఏఈనే లోపాలను బయటపెట్టారన్నారు. సమస్యను గుర్తించకపోవడం వల్లే కూలిపోయిందని, 2022లో వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ మునిగిపోయిందన్నారు. 2023 అక్టోబర్‌లో ఆరు పిల్లర్లు కూలిపోయాయని, బ్యారేజీలు, డ్యామ్‌లు కడితే 25 శాతం చొప్పున నింపుతారని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, కేసీఆర్ మాత్రం కట్టిన ఏడాదికే బ్యారేజీలను నింపేశారన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కింద ఆయకట్టే లేదని, మేడిగడ్డను చూపించి బంగాళాఖాతాన్ని తెచ్చినట్టు చేశారన్నారు. నీళ్లు నింపడం వల్ల బ్యారేజీలపై ఒత్తిడి ఎక్కువైందని, ఇసుక మీదనే బ్యారేజీలు కట్టడం వల్ల ప్రాజెక్టు కుంగిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 4800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా.. ఇందులో 4300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్ తో సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. ఇందుకు వివిధ విభాగాల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకు రావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిలైజ్ చేయాలన్నారు. నిరంతరం మానిటరింగ్ చేసేందుకు ఆర్థిక శాఖ విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, హెచ్‌ఆర్డి వైస్ చైర్మన్ శాంతి కుమారి, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళికా విభాగం కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారిగా విద్యాసాగర్

మొదటిపేజీ తరువాయి..

సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన దివ్య దేవరాజన్ పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గా బదిలీ కావడంతో కొత్తగా పోస్టింగ్ అయిన విద్యాసాగర్ కు ఛార్జ్ అప్పగించారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ జీ.చిన్నారెడ్డి వారిద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు. దివ్య దేవరాజన్ అందించిన సేవలను చిన్నారెడ్డి కొనియాడారు. నూతన స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ ఆధ్వర్యంలో సీఎం ప్రజావాణి కార్యక్రమం మరింత సజావుగా సాగుతుందని చిన్నారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

నౌకలపై మిస్సైల్స్ ప్రయోగించింది. ఈ దాడుల్లో రెండు నౌకలు దెబ్బ తిన్నాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ విషయాన్ని అమెరికా అధికారులు మీడియాకు వెల్లడించారు. కాగా, మూడు వారాల క్రితం అమెరికా, ఇరాన్ దేశాలు మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్‌పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం హోర్ముజ్ జలసంధిలో దాడులు ఆపేస్తామని ఇరాన్ ప్రకటించింది. రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం జరిగిన తర్వాత కూడా ఇరాన్ దాడులకు పాల్పడటంపై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మరో ఘటనలో.. ఒమన్‌లోని లిమా తీరంలో దక్షిణ దిశగా ప్రయాణిస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్‌ను పేలుడు వస్తువు బలంగా ఢీకొట్టింది. దీని కారణంగా ఆ నౌక ఎడమ వైపు భాగంలో భారీగా మంటలు చెలరేగాయి. బ్రిటీష్ మిలిటరీకి చెందిన 'యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్' ఈ ప్రమాదాన్ని అధికారికంగా ధ్రువీకరిస్తూ ప్రకటన విడుదల చేసింది.



## తెలంగాణ అభివృద్ధిలో మహిళలు, పిల్లలదే కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి..

బాలామృతం ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గర్భిణీల నుంచి పిల్లలకు 6 ఏళ్లు వచ్చే వరకు పౌష్టికాహారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులందరికీ బ్రేక్‌ఫాస్ట్, లంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నాణ్యతను పరిశీలించేందుకు ప్రభుత్వ స్కూళ్లలోనే టీచర్లు కూడా బ్రేక్‌ఫాస్ట్, లంచ్ చేయాలని సీఎం నిర్ణయించారు. ఇక్కడ తయారు చేసే బాలమృతం ఇతర రాష్ట్రాలకు కూడా సరఫషరా చేసే విధంగా ప్లాంట్ రూపొందిందని అన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి ఆరేళ్లపాటు బాలామృతం పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. నాలుగైదు రాష్ట్రాలకు సరఫరా చేసేలా ఈ ఎ÷-లాంట్ అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లలకు



ఓట్లు లేకపోయినా.. వారి భవిష్యత్ పట్ల తమ ప్రభుత్వానికి శ్రద్ధ ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళల సంక్షేమంపై మాట్లాడుతూ.. ప్రజా పాలన వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని, దీనివల్ల పనిచేసే మహిళలకు నెలకు 10 వేల వరకు ఆదా అవుతోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరు మీదే ఇస్తున్నామని.. త్వరలోనే హైదరాబాద్ సిటీలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు పంచుతామని సీఎం భరోసా ఇచ్చారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపోతే రాజకీయాలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. నాచారంలో రూ.40 కోట్లతో నిర్మించిన బాలామృతం తయారీ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. తయారీ వివరాలను అక్కడి ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ ద్వారా గంటకు 18 టన్నుల బాలామృతం తయారు చేయనున్నట్లు సిబ్బంది తెలిపారు. మరోవైపు త్వరలోనే లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు అందిస్తామని సీఎం చెప్పారు. 'ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 4.5లక్షల ఇళ్లు కట్టాం. పట్టణాల్లో లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2034లోగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహారం, నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. విద్యార్థుల కోసం ఏటా రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాజకీయాలకతీతంగా ఉప్పల్ అభివృద్ధి బాధ్యత తీసుకుంటా అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన సహకార (జీసీసీ) సంస్థకు పూర్వవైభవం తీసుకురండి

**జీసీసీ రాష్ట్ర చైర్మన్ కొట్నాక తిరుపతి**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి) :** గిరిజన సహకార సంస్థ జీసిసి సంబంధించిన మౌలిక వసతులను మెరుగుపరచడానికి సం స్థను బలోపేతం చేయడానికి తగిన సహకారాన్ని అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందం ను తెలంగాణ రాష్ట్ర గిరిజన సహ కార సంస్థ (జిసిసి) చైర్మన్ కో ట్నాక తిరుపతి కోరారు. మంగళవారం ఉట్నూరు ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధి కారిని మర్యాదపూర్వకంగా క లిసి శాలువాతో సత్కరించా రు. గిరిజన సహకార సంస్థ పరిధిలో ఉన్న డిఆర్ డిపో ల ను ఆధునికరించాలని, అవ సరమైన నిధులు ఐటిడిఏ ద్వారా సమకూర్చాలని కోరా రు. దీనికి సానుకూలంగా స్పం దించిన ప్రాజెక్టు అధికారి అవ సరమైన ప్రతిపాదనలను సి ద్ధం చేయాలని జీసీసీ డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ ను ఆదేశించారు. ఈ ప్రతిపా దనలను ప్రభుత్వానికి పంపి స్తామని తెలియజేశారు. అ నంతరం ఉట్నూర్ మండల కేంద్రంలోని జీసీసీ డివిజనల్ కార్యాలయాన్ని సందర్శించా రు. డివిజన్ లో జీసీసీ ద్వారా అమలవుతున్న వివిధ రకాల కార్యక్రమాల గురించి సిబ్బం దిని అడిగి తెలుసుకున్నారు. డివిజనల్ కార్యాలయం నిర్మా ణానికి అవసరమైన నిధుల ను మంజూరు చేయించటాని కి ప్రయత్నం చేస్తానని తెలిపా రు. ఈ కార్యక్రమంలో డివిజ నల్ మేనేజర్ జి. సందీప్ కు మార్, జూనియర్ మేనేజర్ గులాబ్ సింగ్, సిబ్బంది లిం బారావు, సత్యనారాయణ, గోవిందరావు తదితరులు పా ల్గొన్నారు.

## ఘనంగా ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం



**నేరడిగొండ జూలై 07 (ప్రజాజ్యోతి) :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం నేరడిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. మాదిగ జాతి ఆత్మగౌరవం, హక్కులు, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు. సమాజంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువుల సంక్షేమం కోసం, అలాగే ఆరోగ్యశ్రీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల అమలు, రేషన్ బియ్యం పెంపు వంటి అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ ఉద్యమం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. భవిష్యత్తులోనూ సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైరత్ రావు మాదిగ, జిల్లా కన్వీనర్ గెల్లా వెంకట్ మాదిగ, జిల్లా కో–కన్వీనర్లు దేవేందర్ మాదిగ, పీటర్ రావు మాదిగ, ఎంఎస్పి జిల్లా జాయింట్ సెక్రటరీ చిలుక ఈశ్వర్, మండల కన్వీనర్లు గంగాధర్, రాజేశ్వర్, నాగేష్, శ్రీనివాస్, బోజన్నతో పాటు వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**నేరడిగొండ జులై 07 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల నూతన పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా బాధ్యతలు స్వీకరించిన జీవన్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. మండల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన పరిపాలనా సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీడీఓ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి (మండల కాంగ్రెస్ కన్వీనర్), ఆడే వసంత్ (ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, అగ్గు రమేష్ (జిల్లా కార్యదర్శి ,ప్రపుల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు, నరేష్ రెడ్డి కుమారి గ్రామ మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు రామ్ లక్ష్మణ్ గౌడ్, కపిల్, వసంత్‌తో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## ఎస్ఐఆర్ ఫారాల భర్తీని పరిశీలించిన తహసీల్దార్, సర్పంచ్



**సోన్, జూలై 07(ప్రజా జ్యోతి) :** సోన్ మండలం కడ్తాల్ గ్రామపంచాయతీలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల భర్తీ ప్రక్రియను తహసీల్దార్ సంతోష్, గ్రామ సర్పంచ్ గుర్రం రాము మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు అప్పట్లో నమోదైన పేరు, తల్లిదండ్రుల లేదా భర్త పేరు, చిరునామా, కుటుంబ వివరాలు, ఓటరు నమోదు సంఖ్య తదితర వివరాలను పరిశీలించి, వాటికి అనుగుణంగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రతి అర్హుడు ఫారాన్ని సక్రమంగా నింపి ఎన్నికల సిబ్బందికి అందజేసి, ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సుమయా తస్కిన్, జీపీఓ గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు

# అన్ని సౌకర్యాలు కల్పించాలి

- వన మహోత్సవంలో మొక్కలు నాటాలి - మారుమూల గ్రామాలకు వైద్య సేవలు అందించాలి
- పెంబి మండలంలో ఆకస్మిక తనిఖీల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాలు









**ఖానాపూర్ పెంబి జూలై 7 (ప్రజా జ్యోతి) :** మారుమూల ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల పాటు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం పెంబిగిరిజన మండలంలో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్ ఆరోగ్య కేంద్రం, పాఠశాల, కేజీబీవీ, గ్రామపంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఓపీ విభాగం, మందుల నిల్వ గది, ఇతర విభాగాలను పరిశీలించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, రోజువారీ ఓపీ నమోదు, వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించి అన్ని రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు, పాముకాటు కేసులు పెరిగే అవకాశమున్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీరు, కూర్చునే సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వన మహోత్సవంలో భాగంగా మొక్క నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ చదువులో ప్రతిభ కనబర్చాలని, ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. బడికి రాని విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మందపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఎన్యుమరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను తనిఖీ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంఈఓ రామ్‌చందర్, ఎఫ్ఆర్ఓ కల్పనాదేవి, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్‌లో నూతన భరోసా

## కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల







**ఖానాపూర్ జూలై 7 (ప్రజా జ్యోతి) :** మహిళలు, చిన్నారుల రక్షణే ప్రధాన ధ్యేయంగా ఎన్.టి.టి డేటా బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమం కింద నిర్మించిన నూతన భరోసా కేంద్రాన్ని ఈరోజు నిర్మల్‌లోని ఎల్లపెల్లిలో అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి హాజరయ్యారు. దీనికన్నా ముందు భరోసా ఆవరణలో జిల్లా ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. మహిళలు, చిన్నారులకు భద్రత, రక్షణ, చట్టపరమైన సహాయం, మానసిక పరామర్శ,పునరావాస సేవలను ఒకే వేదికపై అందించేందుకు భరోసా సెంటర్ కీలక పాత్ర పోషించనుంది. ఈ కేంద్రం ద్వారా బాధితులకు సత్వర, సమగ్ర సేవలు అందుబాటులోకి రావడంతో పాటు వారి పట్ల మరింత సున్నితమైన, సమర్థవంతమైన సహాయ వ్యవస్థ బలోపేతం కానుంది. భరోసా కేంద్రం ద్వారా బాధితులకు పోలీసు సహాయం, వైద్య సేవలు, మానసిక కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పునరావాస సేవలు ఒకేచోట అందించబడుతున్నాయని, బాధితులు న్యాయ ప్రక్రియ పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు శిక్షణ పొందిన కౌన్సెలర్లు, సపోర్ట్ పర్సన్లు, న్యాయ నిపుణులు, వైద్య సిబ్బంది, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం నూతన భరోసా సపోర్ట్ సెంటర్ భవన నిర్మాణానికి కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సహకరించిన ఎన్‌టిటి డేటా బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు, ఆసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రునాల్ పటేల్‌కు జిల్లా పోలీసు శాఖ తరఫున జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఎన్‌టిటి డేటా బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రునాల్ పటేల్, సంస్థ ప్రతినిధులు తిరుమల రెడ్డి, ఖుష్ గుప్తా, అనిల్, సాయి కిరణ్, శివచరణ్ రెడ్డి, న్యాయాధికారులు, పోలీసు అధికారులు, భరోసా కేంద్ర సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దర్యాప్తుతోనే నేరాల ఛేదన సాధ్యం







- సీపీ అంబర్ కిశోర్ ఝా
- కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో అధికారులకు దిశానిర్దేశం

**మంచిర్యాల, 7, జూలై (ప్రజాజ్యోతి) :** నేరాల దర్యాప్తును శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాలని రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. కమిషనరేట్‌లో మంగళవారం నిర్వహించిన కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో పెద్దపల్లి, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, డ్యూటీ మీట్‌లు కేవలం అవార్డులు, రివార్డులు అందించే కార్యక్రమాలు కాదని, పోలీస్ సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, రోజువారీ విధుల్లో స్వీయ సమీక్ష చేసుకోవడానికి ఇవి ఉత్తమ వేదికలని అన్నారు. పోటీల్లో గెలుపు, ఓటముల కంటే పాల్గొనే అధికారులు పొందే అనుభవమే ముఖ్యమని, ఇక్కడ నేర్చుకున్న అంశాలను తమ యూనిట్లలో అమలు చేస్తే పనితీరు మరింత మెరుగుపడుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో నేరాల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు అవసరమైన మెళకువలను డ్యూటీ మీట్ ద్వారా నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. శాస్త్రీయ దర్యాప్తు, వేలిముద్రల విశ్లేషణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, కేసుల దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని చెప్పారు. సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో అధికారులు తమ అనుభవాలు, ఆలోచనలను పరస్పరం పంచుకోవడానికి కూడా ఇది ఉపయోగపడుతుందని వివరించారు. ఈ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన అధికారులు కాళేశ్వరం జోన్ తరఫున హైదరాబాద్‌లోని మల్కాజిగిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారని సీపీ వెల్లడించారు. కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఫోరెన్సిక్ సైన్స్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, రాత పరీక్ష, మెడికో––లీగల్, క్రైమ్ సీన్ ఫొటోగ్రఫీ అంశాలపై రాత, ప్రాయోగిక పరీక్షలు నిర్వహిస్తారు. యాంటీ సబోటేజ్ చెక్ విభాగంలో వాహనాలు, ప్రాంగణాలు, గదుల తనిఖీ, యాక్సెస్ కంట్రోల్ అంశాలపై పోటీలు జరుగుతాయి. కంప్యూటర్ అవగాహన విభాగంలో కంప్యూటర్ పరిజ్ఞానం, ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై పరీక్షలు నిర్వహిస్తారు. డాగ్ స్క్వాడ్ విభాగంలో ట్రాకింగ్, పేలుడు పదార్థాలు, మాదకద్రవ్యాల గుర్తింపు అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు గోపి, బాబూరావు, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐలు దామోదర్, శేఖర్, మల్లేశం, పెద్దన్న, రమేష్‌తో పాటు కాళేశ్వరం జోన్ పరిధిలోని వివిధ జిల్లాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో యూరియా అక్రమ విక్రయాలు

- రైతులను దోచుకుంటున్న వ్యాపారులు
- వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై రైతు సంఘం ఆగ్రహం

**ఆసిఫాబాద్ జులై 7 ప్రజా జ్యోతి :** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని ఎరువుల దుకాణాల్లో యూరియా పేరిట రైతులను దోచుకుంటున్న తీరును రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బోట్పల్లి జయరాం తీవ్రంగా ఖండించారు. పంట కాలంలో యూరియాకు గిరాకీ ఎక్కువగా ఉండటంతో కొందరు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే బస్తాకు 100 నుంచి 200 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని, బస్తాతో పాటు ఇతర ఎరువులు తీసుకోవాలని బలవంతం చేస్తున్నారని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం కళ్లు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. “తనిఖీలు పేరుకు తప్ప చేతిలో ఏమీ లేదు. వ్యాపారుల నుంచి ముడుపులు తీసుకునే అధికారుల వల్లే రైతులు నష్టపోతున్నారు” అని విమర్శించారు. “రైతుల పట్ల అధికారుల నిర్లక్ష్యం ఎందుకు? ముడుపులు తీసుకోవడానికేనా?” అని ప్రశ్నించారు. వెంటనే జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని అక్రమ విక్రయాలు చేసే దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో సరైన ధరకు, ఎలాంటి షరతులు లేకుండా యూరియా అందేలా ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.



## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పార్ట్ టైం జూనియర్ లెక్చరర్ల పోస్టుల డెమోలు వాయిదా

**నిర్మల్, సోన్, జూలై 07(ప్రజా జ్యోతి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలలో ఈ నెల 10న జరుపబడే పార్ట్ టైం జూనియర్ లెక్చరర్స్, పిజిటి, టీజీటీల, ఇతర పోస్టుల డెమోలను గురుకులాల సెక్రెటరీ హైదరాబాద్ వారి ఆదేశానుసారం వాయిదా వేయబడినది. సంస్థ ద్వారా నిర్ణయించబడిన తేదీని తదుపరి ప్రకటించబడునని నిర్మల్ జిల్లా డిసిఓ ఆర్.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**జన్నారం, జూలై 7 (ప్రజాజ్యోతి) :** వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించి, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ ఉండకుండా మరియు దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కాచి చల్లార్చిన మంచినీరు మాత్రమే తాగాలని అన్నారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా, హెపటైటిస్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణి ,ఆశా కార్యకర్త రజిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఏరియాలో పనిముట్ల కొరతపై ఏఐటీయూసీ ఆందోళన

- కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్
- గని, డిపార్ట్‌మెంటల్ మేనేజర్లకు వినతిపత్రం



**మంచిర్యాల, 7, జూలై (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్లలో పనిముట్ల కొరతను వెంటనే నివారించి కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐటీయూసీ నాయకులు యాజమాన్యాన్ని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మంగళవారం సంబంధిత గని, డిపార్ట్‌మెంటల్ మేనేజర్లకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్పీ ఓసీలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, ఎస్ఆర్పీ––3 గనిలో బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె. బాజీ సైదా, ఆర్కే––7 గనిలో వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్‌రావు, ఆర్కే––5 గనిలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మోత్కూరి కొమరయ్య మాట్లాడుతూ గనులు, డిపార్ట్‌మెంట్లలో అవసరమైన పనిముట్లు అందుబాటులో లేకపోవడం వల్ల కార్మికులు విధులు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనివల్ల ఉత్పాదకత తగ్గడమే కాకుండా కార్మికులపై అదనపు పనిభారం, మానసిక ఒత్తిడి పెరుగుతోందని అన్నారు. ప్రతి షిఫ్ట్‌కు అవసరమైన పనిముట్లను ముందుగానే అందుబాటులో ఉంచాలని, దెబ్బతిన్న పనిముట్లను వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైతే కొత్త పనిముట్లను కొనుగోలు చేసి సరఫరా చేయాలని కోరారు. అలాగే పనిముట్ల నిల్వలను ఎప్పటికప్పుడు సమీక్షించి ఎలాంటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రికార్డులు సాధించాలని యాజమాన్యం లక్ష్యాలు నిర్దేశిస్తుంటే, ఆ లక్ష్యాలను సాధించే కార్మికులకు కనీస పనిముట్లు కూడా అందుబాటులో లేకపోవడం విచారకరమని నాయకులు విమర్శించారు. పనిముట్ల కొరత కారణంగా కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, ఇది ఉత్పత్తితో పాటు భద్రతపైనా తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. గనుల్లో పని చేసే ప్రతి కార్మికుడికి నాణ్యమైన పనిముట్లు, భద్రతా పరికరాలు అందించడం యాజమాన్యం ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. పనిముట్ల కొరత పేరుతో కార్మికులపై అనవసర ఒత్తిడి తీసుకురావడం లేదా పనులను నిలిపివేయడం ఏఐటీయూసీ సహించబోదని స్పష్టం చేశారు. గనులు, డిపార్ట్‌మెంట్లలో ఎలాంటి పనిముట్ల కొరత లేకుండా తగిన నిల్వలను ఏర్పాటు చేయాలని, పనిముట్ల కొరత వల్ల ప్రమాదాలు సంభవిస్తే అందుకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్మికుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అన్ని షిఫ్టుల్లో ప్రమాణాలకు అనుగుణమైన నాణ్యమైన పనిముట్లు, భద్రతా పరికరాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉంటేనే ఉత్పాదకత పెరగడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గుతాయని నాయకులు పేర్కొన్నారు. యాజమాన్యం కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్లు, అన్ని గనుల పిట్ సెక్రటరీలు, వివిధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం:అదనపు కలెక్టర్ మధుమోహన్

గద్వాల జూలై 7(ప్రజా జ్యోతి ప్రతినిధి): సమాచార హక్కు(ఆర్‌టీఐ)చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం వంటిదని,సమాచారాన్ని కోరడం ప్రతి పౌరుడి హక్కు అని జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మధుమోహన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సమాచార హక్కు చట్టం సమన్వయ కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి వివిధ శాఖలకు



వచ్చిన ఆర్‌టీఐ దరఖాస్తులు,వాటి పరిష్కారం,పెండింగ్ వివరాలపై రాష్ట్ర సమాచార హక్కు కమిషన్‌కు నివేదిక పంపాల్సి ఉంటుందని తెలిపారు.పౌరులు కోరిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రతి అధికారి ఆత్మవలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం సమాచార హక్కు చట్టంలోని వివిధ నిబంధనలతో పాటు శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు,వాటి పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఆర్‌టీఐ సెక్షన్ పర్యవేక్షకులు సరితారాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ఈ వార్త పత్రికల్లో ప్రచురించే శైలికి అనుగుణంగా సంక్షిప్తంగా,స్పష్టంగా సవరించబడింది.

## వనపర్తి పురపాలికలో వేలం.. చికెన్ వేస్టేజీకి రూ.32.52 లక్షల అత్యధిక పాట

వనపర్తి, జూలై 7 (ప్రజాజ్యోతి): వనపర్తి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2026–27 ఆర్థిక సంవత్సరం 9నెలలకు సంబంధించిన చికెన్ వేస్టేజీ, జంతు వధశాల (స్లాటర్ హౌజ్), పశువుల సంతకు సంబంధించి మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. పుర చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ల సమక్షంలో వేలం ప్రక్రియ నిర్వహించారు. చికెన్ వేస్టేజీ వేలంలో మొత్తం 14 మంది బిడ్డర్లు పోటీపడగా ఎస్. వెంకటయ్య, రూ. 32.52 లక్షలు అత్యధిక పాట పాడి కాంట్రాక్టు హక్కులు దక్కించుకున్నారు. జంతు వధశాల (స్లాటర్ హౌజ్)



వేలంలో ఒకే ఒక్కరు పాల్గొనగా గోర్ల జగన్నాథం రూ. 1,08,900కు అత్యధిక పాటదారుగా నిలిచి కాంట్రాక్టు పొందారు. కాగా, పశువుల సంత (వారపు సంత) వేలాన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ వేలం పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.

## చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం.

– మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.


చిన్నంబావి, జూలై 7 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి ఉద్యమ ఆశయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ, సంపంగి మద్దిలేటి మాదిగ, వడ్డేమాన్ బిచ్చన్న మాదిగ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో జూలై 7న ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటికి 32 సంవత్సరాలు పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనే



ప్రధాన లక్ష్యంగా ప్రారంభమైన ఈ ఉద్యమం అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.ఉద్యమం చేపట్టిన అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేసిందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి సామాజిక చైతన్యాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగలతో పాటు అన్ని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దమారూర్ గ్రామానికి చెందిన కే. విజయ్‌కుమార్ సహకారంతో వృద్ధులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్నమారు సర్పంచ్ శంకర్ మాదిగ, కొప్పునూరు సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న మాదిగ, ఉపసర్పంచ్ కురుమయ్య మాదిగ, ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి కురుమూర్తి మాదిగ, బాల వెంకట్ మాదిగ, సుధాకర్ మాదిగ, తగరం గోపాల్ మాదిగ, తగరం బీసన్న మాదిగ, తగరం వకీల్ బాలకృష్ణ మాదిగ, సహదేవుడు మాదిగ, ఎస్. శ్రీనివాసులు మాదిగ, చిన్న మద్దిలేటి మాదిగ, చంద్రయ్య మాదిగ, బాబు మాదిగ, శివకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## జూలై 10 విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి:పీడీఎస్‌యూ

గట్టు జూలై 7(ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హాలింపాష పిలుపునిచ్చారు.గట్టు మండల కేంద్రంలో



నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం,మౌలిక వసతులు కల్పించడం, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టడం,మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం,విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు చిరంజీవి, హమీద్,ప్రకాష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ కమిటీల్లో మేఘారెడ్డికి కీలక బాధ్యతలు

- మేఘారెడ్డిపై రాష్ట్ర నాయకత్వం విశ్వాసం
- మైనారిటీల సంక్షేమ, రూల్స్ కమిటీల్లో సభ్యత్వం
- రెండు కమిటీల్లో చోటుతో వనపర్తికి ప్రాధాన్యం



వనపర్తి, జూలై 7 (ప్రజాజ్యోతి): తెలంగాణ శాసనసభ 2026–27 సంవత్సరానికి సంబంధించి ప్రకటించిన వివిధ శాసనసభ కమిటీల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి రెండు కీలక కమిటీల్లో సభ్యత్వం లభించింది. తెలంగాణ శాసనసభ విడుదల చేసిన అధికారిక బులెటిన్ ప్రకారం ఆయనను మైనారిటీల సంక్షేమ కమిటీతో పాటు రూల్స్ కమిటీ సభ్యుడిగా నియమించారు. ఒకేసారి రెండు ముఖ్యమైన కమిటీల్లో సభ్యత్వం దక్కడం వనపర్తి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపుగా రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మైనారిటీల సంక్షేమ కమిటీ రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలును సమీక్షించి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు చేస్తుంది. ఈ కమిటీలో సభ్యుడిగా మేఘారెడ్డి తన అనుభవంతో మైనారిటీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించింది. అదేవిధంగా, శాసనసభ నిర్వహణ నియమాలు, విధివిధానాల రూపకల్పన, అవసరమైన సవరణలు, సభ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే అంశాలను పరిశీలించే రూల్స్ కమిటీలో కూడా ఆయన సభ్యుడిగా కొనసాగనున్నారు. ఈ కమిటీ శాసనసభ కార్యకలాపాల నిర్వహణలో అత్యంత కీలకమైనదిగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కమిటీల్లో చురుకుగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధితో పాటు వనపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించి, తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఎన్‌సీడీ స్క్రీనింగ్ వేగవంతం చేయాలి

- జిల్లాలో 61 శాతం స్క్రీనింగ్ పూర్తి
- 100 శాతం లక్ష్య సాధనకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి
- నిర్లక్ష్యంపై చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డా. సాయినాథ్ రెడ్డి హెచ్చరిక

వనపర్తి, జూలై 7 (ప్రజాజ్యోతి): జిల్లాలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ ప్రస్తుతం 61 శాతం పూర్తైందని, ప్రభుత్వం నిర్దేశించిన 100 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు దశలవారీగా సమీక్షలు నిర్వహిస్తున్నామని డీఎంహెచ్‌వో డా. సాయినాథ్ రెడ్డి చెప్పారు. వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) స్క్రీనింగ్ కార్యక్రమ పురోగతిపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాయినాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్‌సీడీ డబ్ల్యూహెచ్‌ఓ కన్సల్టెంట్ డా. ఓసి, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. భాస్కర్ నాయక్, జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా. మారుతి నందన్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. పరిమళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డా. సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ ప్రస్తుతం 61 శాతం పూర్తైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 100 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు దశలవారీగా సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్లు, ఏఎన్‌ఎంలు పరస్పర సమన్వయంతో పనిచేసి మిగిలిన





లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. స్క్రీనింగ్ పూర్తి చేసేందుకు ఇదే చివరి అవకాశమని పేర్కొన్న ఆయన, పనితీరు ఆశించిన స్థాయిలో లేని సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త తన పరిధిలోని అర్హులందరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహించి, వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఎన్‌సీడీ సమన్వయ అధికారి శ్రీనివాస్ కొండ, జిల్లా ఎన్‌సీడీ బృంద సభ్యులు అశోక్ కుమార్, మధుమోహన్ గౌడ్, జిల్లా డేటా మేనేజర్ గిరిజతో పాటు ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## ఎస్‌ఐఆర్‌ను పండగలా నిర్వహించాలి



- మరో 20 రోజుల్లో సమగ్ర ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలి
- నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు
- ప్రతి అర్హుడి ఓటు నమోదే లక్ష్యం: ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, జూలై 7 (ప్రజాజ్యోతి): సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన పండగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పెబ్బేరు పట్టణంతో పాటు వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పెబ్బేరు, శ్రీరంగాపురం, వనపర్తి మండలాలు, వనపర్తి పట్టణానికి చెందిన బీఎల్ఏ–2ల అవగాహన సమావేశంలో వారు మాట్లాడారు. సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని, ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని ఇంటింటికీ వెళ్లి అర్హులందరి పేర్ల నమోదుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం పూర్తి చేసేందుకు మరో 20 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని గుర్తుచేస్తూ, ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితాలో చేరకుండా మిగిలిపోకూడదని, అలాగే గత రెండున్నరేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వం మనదేననే నిర్లక్ష్య ధోరణికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఇందులో నిర్లక్ష్యం వహించే వారిపై పార్టీపరంగా క్రమశిక్షణ చర్యలు తప్పవని ఎమ్మెల్యే మేఘారెడ్డి హెచ్చరించారు. ప్రతిపక్షాలు దొంగ ఓట్ల నమోదుకు ప్రయత్నించే అవకాశాలున్నందున ప్రతి పోలింగ్ బూత్ వద్ద అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ అనుకూల ఓటర్ల ఓట్లను పరిరక్షించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. సమావేశంలో బీఎల్ఏలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మార్కెట్ యార్డు ప్రతినిధులు, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## జోగులాంబ జోన్–7 పోలీస్ డ్యూటీ మీట్‌లో నారాయణపేట జిల్లా పోలీసుల ప్రతిభ...

పలు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు కైవసం

నారాయణపేట ప్రతినిధి జూలై 07 (ప్రజా జ్యోతి) మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో 6,7 వ తేదీన నిర్వహించిన జోగులాంబ పోలీస్ జోన్–7 పోలీస్ డ్యూటీ మీట్లో నారాయణపేట జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు బహుమతులను కైవసం చేసుకున్నారు. వృత్తిపరమైన నైపుణ్యం, శిక్షణ, అంకితభావానికి నిదర్శనంగా నారాయణపేట జిల్లా పోలీసు సిబ్బంది వివిధ సాంకేతిక, దర్యాప్తు, ప్రత్యేక విభాగాల్లో పాల్గొని విశిష్ట ప్రతిభ కనబరిచారు. విజేతల వివరాలు: క్రైమ్ ఇన్వెస్టిగేషన్ & క్రిమినల్ లాస్ విభాగంలో – ఎస్ఐ కృష్ణ (ఎస్.ఎం. నవీద్) ద్వితీయ స్థానం సాధించారు. ఫోటోగ్రఫీ విభాగంలో – పీసీ సి. వెంకట్ రాములు (పిఆర్ఓ) ప్రథమ స్థానం సాధించారు. వీడియోగ్రఫీ విభాగంలో – పీసీ బి. నరేష్ ప్రథమ స్థానం సాధించారు. ట్రాకింగ్ విభాగంలో – పోలీస్ జాగిలం "రుద్ర", హ్యాండ్లర్లు రవి, నరేందర్ ద్వితీయ స్థానం సాధించారు. బాంబు డిస్పోజల్ టీమ్ – రూమ్ సెర్చ్ విభాగంలో డి . లక్ష్మీకాంత్ రెడ్డి, ఆంజనేయులు ప్రథమ స్థానంలో రావడం జరిగింది. మరియు యాక్సెస్ కంట్రోల్ విభాగంలో – డి. లక్ష్మీకాంత్ రెడ్డి, ఆంజనేయులు ద్వితీయ స్థానం సాధించారు. ఈ



సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి జానకి గారు విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బంది రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా ఇదే ఉత్సాహం, నైపుణ్యంతో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నారాయణపేట జిల్లా పోలీసు సిబ్బంది సాధించిన ఈ విజయాలు జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని, పోలీసు శాఖలో ఉన్న వృత్తి నైపుణ్యం, నిరంతర శిక్షణ, సేవా తత్పరతకు ఈ ఫలితాలు నిదర్శనమని డ్యూటీ మీట్ ఇంచార్జ్ మరికల్



సీఐ భగవంత్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పోలీసు అధికారులు, సహచర సిబ్బంది విజేతలను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా, జోన్‌కు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## రిజర్వ్ ఫారెస్ట్ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

-కొత్త ప్రాంతంలో మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలి
-లబ్ధిదారుల రూపకల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
-నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలి
-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ : జులై 07 (ప్రజా జ్యోతి) రిజర్వ్ ఫారెస్ట్ గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని అటవీ గ్రామ ప్రజల స్వచ్ఛంద పునరావాసంకోసం జిల్లా లోని పెద్దకొత్తపల్లి మండలం బాచారం గ్రామం వద్ద నిర్మిస్తున్న పునరావాస కాలనీ పనులను జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర,కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ తో కలిసి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సార్లపల్లి, కుడిచింతల బైలు,తాటిగుండాల పెంట,కొల్లం పెంట



గ్రామాలకు చెందిన ఫేజ్–I (ఆప్షన్–II) లబ్ధిదారుల కోసం ఏర్పాటు చేస్తున్న కాలనీకి సంబంధించిన లేఅవుట్ మ్యాప్‌ను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకనుగుణంగా లబ్ధిదారులకు గృహ స్థలాలు,విశాలమైన రోడ్ల, తాగునీరు సరఫరా,విద్యుత్ సౌకర్యం,డ్రైనేజీ వ్యవస్థ,వీధి దీపాలు,పారిశుద్ధ్య సదుపాయాలు, వర్షపు నీటి పారుదల,అంగన్‌వాడీ,ప్రాథమిక పాఠశాల,ఆరోగ్య ఉపకేంద్రం,కమ్యూనిటీ హాల్, పరిపాలనా కార్యాలయం,రేషన్ దుకాణం,పార్క్, ఆట స్థలం వంటి మౌలిక సదుపాయాలను సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని అటవీ గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పునరావాసాన్ని ఎంచుకున్న నేపథ్యంలో,వారికి కొత్త ప్రాంతంలో మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన విద్య, వైద్యం,తాగునీరు,రవాణా,విద్యుత్,ఉపాధి అన్ని ప్రాథమిక సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా కాలనీని అభివృద్ధి చేయాలని అన్నారు. పునరావాస కాలనీ అభివృద్ధిలో అటవీ,రెవెన్యూ, పంచాయతీరాజ్,గ్రామీణ నీటి సరఫరా,విద్యుత్, రోడ్లు–భవనాల శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను నిర్ణీత గడువులో చేయాలని పనులలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని లబ్ధిదారుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు అమలు చేయాలని రెవెన్యూ శాఖల అధికారులు ప్రతిపాదిత లేఅవుట్,ప్లాట్ల విభజన, రోడ్ల నిర్మాణం,తాగునీటి వనరులు,విద్యుత్,ప్రజా వినియోగ స్థలాల కేటాయింపులు,అవసరమైన చోట మార్పులు చేసి లబ్ధిదారులకు మరింత అనుకూలంగా కాలనీ రూపకల్పన చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్వెంట అటవీ శాఖ అధికారులు,రెవెన్యూ శాఖ అధికారులు,ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లి కేజీబీవీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

-త్వరలో రెగ్యులర్ ప్రత్యేక అధికారి నియామకం
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ : జులై 07 (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పలు అంశాలపై సమగ్రంగా పరిశీలించి,విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి,విద్య,పోషకాహారం,ఆరోగ్య పరిరక్షణ,పరిశుభ్రత,భద్రత వంటి సౌకర్యాలు నాణ్యతతో అందుతున్నాయా అనే విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ సంబంధిత కేజీబీవీ ఉపాధ్యాయులకు సూచనలుచేసి పాఠశాలలోని





తరగతి గదులు,హాస్టల్ గదులు,భోజనశాల, వంటగది,తాగునీటి సౌకర్యం,మరుగు దొడ్లు, పరిశుభ్రతను ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.అనంతరం వంటగదిని సందర్శించిన కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న వంట సిబ్బందితో మాట్లాడారు.ప్రభుత్వం నిర్దేశించిన రోజువారీ మెనూ ప్రకారం ణ్యమైన,పరిశుభ్రమైన,పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థినులకు అందిస్తున్నారా అనే విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆహార పదార్థాలనిల్వ,వంటగది, పరిశుభ్రత,తాగునీటి వినియోగం,వంటలో పాట స్తున్న ప్రమాణాలను పరిశీలించి,విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలెక్టర్ ఆత్మీయంగా ముచ్చటించి వారికి అందుతున్న భోజనం,వసతి సౌకర్యాలు, బోధన, ఆరోగ్య సేవలు,తాగునీటి సౌకర్యం,హాస్టల్ నిర్వహణ తదితర అంశాలపై బాలికలతో మాట్లాడి విద్యార్థినుల సమస్యలను ఓపికగా విని,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కేజీబీవీలో ప్రస్తుతం రెగ్యులర్ ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్) లేకపోవడంతో పరిపాలనా నిర్వహణలో కొంత ఇబ్బంది ఎదురవుతోందని సీఆర్‌టీలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని త్వరలోనే రెగ్యులర్ ప్రత్యేక అధికారిని నియమించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థినుల విద్య,సంక్షేమం,భద్రత విషయంలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యనిస్తోందని,కేజీబీవీల్లోని ప్రతి విద్యార్థినికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి,పోషకాహారం,ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని,కేజీబీవీల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్,తాహసిల్దార్ శ్రీనివాసులు,సర్పంచ్ రేణుక నాగరాజ్,కేజీబీవీ ఉపాధ్యాయులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం సహాయం

అందించిన గ్రామ సర్పంచ్ రాపాక పద్మా బ్రహ్మాచారి, రాపాక ప్రశాంత్



**రాయపర్తి జులై 7 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన రాజమహ్మామద్ కుమారుడు కీ.శే. మహమ్మద్ అనారోగ్యంతో ఇటీవల మరణించడంజరిగింది.మంగళవారం వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం. కల్పించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసినారు. వారి కుటుంబ సభ్యులకు 25కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మృతుడు మహమ్మద్ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారూ.

## అన్నెపు అనిల్ కుటుంబాన్ని పరామర్శ ఆర్థిక సహాయం

పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూలై 7 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా 'రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన అన్నెపు అనిల్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబనికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో 10,500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి స్థానిక సర్పంచ్ బరిగేలా బాబు, పార్టీ ముఖ్య నాయకులు వశపాక మారయ్య, దోకుడు దేవేందర్, యుగేందర్ రెడ్డి, గుడి మైబు రెడ్డి, గజావెల్లి రాజు, దొంతరాబోయిన యాదగిరి, వశపాక కుమార్, సుధాగాని ప్రదీప్, సొమెందర్, పల్లె యాకయ్య, డొంక మధుకర్, గజావెల్లి బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం



**రఘునాథపల్లి, జులై 7 (ప్రజాజ్యోతి) :** ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు సామాజిక పరివర్తకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల సందర్భంగా రఘునాథ పల్లి మండల కేంద్రంలో లో ఎంఆర్పిఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎం ఆర్ పి ఎస్ మండల అధికార ప్రతినిధి ఆరూరి దయాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కృష్ణ మాదిగ గారి జన్మదిన సంబరాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నకు ముఖ్య అతిధులుగా విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ మరియు ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల ఇంచార్జి జెరిపోతుల సుధాకర్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ మాదిగ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, కృష్ణన్న సమర్ధవంతమైన నాయకత్వంలో శ్రమించిన నాయకత్వానికి, ఉద్యమానికి అండగా ఉన్న సమాజానికి, సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎస్సీ వర్గీకరణ విజయ ఫలాలు పొందేలా విద్యార్థి యువతరం చదువు విలువను తెలుసుకొని విద్యా, విజ్ఞానము, నైపుణ్యతలను పెంచుకునేలా వాటిని ఆయుధాలుగా చేసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా ముందుకు సాగాలని ఉద్యమ సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ అబ్బయ్య,బైరాపాక నర్సింగ రావు,జెరిపోతుల దేవస్వామి, దేవర బిక్షపతి, ఆరేళ్ల బిక్షపతి, జెరిపోతుల షారోన్, కొయ్యడ రమేష్,శాగ రవి,కడారి విజయ్ కుమార్, కడారి ప్రభాస్, బోట్ల నాగరాజు, జెరిపోతుల శ్యామ్, చంద్రకళ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు అమ్మకుండా చర్యలు తీసుకోవాలి

- బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ



**ములుగు జూలై 07(ప్రజా జ్యోతి) :** ప్రైవేట్ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలను అమ్మకుండా జిల్లా డిఈఓ అధికారులు చర్యలు తీసుకోవాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో పాఠ్య పుస్తకాలు అమ్మడం ద్వారా విద్యార్థుల తల్లితండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని,విద్యాహక్కు చట్టం ప్రకారం ఏ ప్రైవేట్ పాఠశాలలో కూడా పాఠ్య పుస్తకాలు అమ్మడానికి వీలు లేదని,అయినా విద్యాహక్కు చట్టం అమలుచేయకుండా ఇష్టారాజ్యంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని ఆరోపించారు.ములుగు జిల్లాలో ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థలపై ఇప్పటివరకు జిల్లా విద్యా శాఖాధికారి కానీ ఉన్నతాధికారులు కానీ స్పందించక పోవడం వెనుక అనేక అనుమానాలను వ్యక్తం అవుతున్నాయని అన్నారు.అడ్మిషన్ ఫీజు రూపంలో విద్యార్థుల తల్లి తండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా డిఈఓ, కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ డిమాండ్ చేశారు.లేని యెడల డిఈఓ,కలెక్టర్ కార్యాలయాలని విద్యార్థులు వారి తల్లితండ్రులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.

# వెంకటాపూర్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం







**వెంకటాపూర్ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొమ్మటి రమేష్ మాదిగ ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మారేపల్లి రాజు మాదిగల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యాం మాదిగ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో 32 ఏళ్ళుగా ఎమ్మార్పీఎస్ పోరాటం తెలుగునేల మీద ఈదు ముడిలో పుట్టిందని,మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతనసామాజిక విప్లవాన్ని సృష్టించింది.32 ఏళ్ళుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమమని అన్నారు.అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరాఉద్యమం సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైందని, మాదిగ, మాదిగ ఉపకు లాల్లో ఆత్మస్థైర్యం,ఆత్మగౌరవానికి నాంది పలికిందని, మాదిగ మాదిగఉపకు లాలే కాకుండా దోపిడీకి అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం ఎక్కడైతే మాదిగల అవమానించబడ్డారో, ఎక్కడైతే నిందించబడ్డారో ఎక్కడైతే ఆత్మగౌరవం కోల్పోయారో కోల్పోయిన చోటనే తిరిగి మంద కృష్ణ మాదిగ ఆత్మగౌరవాన్ని హక్కుల్ని మాదిగ జాతికి తలెత్తుకునే విధంగా చేశారని అన్నారు. భారతదే శంలో ఉద్యమాలు నడిపిన మంద కృష్ణ మాదిగ మానవత దృక్పథంతో మానవత వాదిగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుర్తించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా పద్మశ్రీ పురస్కారం మంద కృష్ణ మాదిగ పొందడం మాదిగ జాతికి దక్కిన గొప్ప అరుదైన పద్మశ్రీ పురస్కారం అని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధించి వెయ్యి ఏండ్ల బంగారు భవిష్యత్తు మాదిగ జాతికి అందించిన మంద కృష్ణ మాదిగ సామాజిక న్యాయమే మా గమ్యస్థానం, రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొమ్మటి రమేష్ మాదిగ,ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మారె పల్లి రాజు మాదిగ,విహెచ్ పిఎస్ నాయకులు చంటి సదానందం మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుక్క అశోక్ మాదిగ,గడ్డమీది సృజన్ మాదిగ, విహెచ్ పిఎస్ సీనియర్ నాయకుడు సోమిడి కమలాకర్ మాదిగ, రెడ్డి ధనుంజయ్,అధికార ప్రతినిధి మెరుగు సతీష్ మాదిగ,చంటి సతీష్ మాదిగ,కుమార్ మాదిగ, తనుష్,బోయిని శివ, మామిడి రుబ్బిన్ పాల్, చిరుపెల్లి లక్కీ,మారపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి వార్త కథనంపై స్పందించిన పంకెన ప్రధానోపాధ్యాయులు

- పాఠశాలలో చెత్తబుట్టల ఏర్పాటు

**పలిమెల జులై 07 (ప్రజా జ్యోతి) :** పంకెన ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మధ్యాహ్నం భోజనం తర్వాత మిగిలిపోయిన అన్నాన్ని చెత్తా చెదారంతో పాటు పడేయడం వల్ల ఫంగస్ పట్టి, దుర్వాసన వస్తోందని ప్రచురితమైన వార్త కథనం పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్నం తక్షణమే స్పందించారు. ?విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు ఆయన యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థులు భోజనం చేసిన తర్వాత మిగిలిన అన్నాన్ని, ఇతర వ్యర్థాలను పడేయడానికి పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా చెత్త బుట్టలను ఏర్పాటు చేయించిన అనంతరం ప్రధానోపాధ్యాయులు పున్నం మాట్లాడుతూ ఇకపై విద్యార్థులెవరూ మిగిలిన అన్నాన్ని పాఠశాల ఆవరణలోని చెట్ల కింద గానీ, ఖాళీ ప్రదేశాల్లో గానీ పడేయకూడదని, కేవలం ఏర్పాటు చేసిన డస్ట్ బీన్లలో మాత్రమే వేయాలని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు





క్రమశిక్షణ పాటించేలా చూసేందుకు ఉపాధ్యాయులకు అదేవిదంగా వంట సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రతకు, విద్యార్థుల ఆరోగ్య రక్షణకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వార్తపై త్వరితగతిన స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ప్రధానోపాధ్యాయులకు స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## బోగత జలపాతాన్ని ఆకర్షణీయమైన

# పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

- ఇందిరా మహిళాశక్తి ఫుడ్ కోర్ట్ ద్వారా స్థానిక సాంప్రదాయ వంటకాలను పర్యాటకులకు అందుబాటులో ఉంచాలి
- ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు





**వాజేడు/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వాజేడు మండలంలోని బోగత జలపాతాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటకకేంద్రంగా అభివృద్ధిచేస్తూ పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని,స్థానిక సాంప్రదాయ వంటకాలను పర్యాటకులకు అందుబాటులో ఉంచేవిధంగా ఇందిరా మహిళా శక్తి ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవ రావు ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో వాజేడు మండలంలోని బోగత జలపాతం అభివృద్ధి, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఇందిరా మహిళా శక్తి ఫుడ్ కోర్ట్ నిర్వహణ, స్వయం సహాయక సంఘాల భాగ స్వామ్యం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..బోగత జలపాతాన్ని సందర్శించే పర్యాటకులకు ఆహ్లాదకర మైన అనుభూతిని కల్పించేలా పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. త్రాగు నీరు, పారిశుధ్యం, పార్కింగ్, విశ్రాంతిసౌకర్యాలు, భద్రత, దిశా నిర్దేశక బోర్డులు తదితర అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు స్థానిక సంస్కృతి, సాంప్రదాయ ఆహార రుచులను పరిచయం చేసేలా ఇందిరా మహిళాశక్తి ఫుడ్ కోర్ట్ ద్వారా జొన్న రొట్టె, బాంబూ చికెన్,నాటుకోడి, చేపల వంటకాలు, తదితర సాంప్రదాయ వంటకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధితో పాటు ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు.పర్యాటక ప్రాంతం లో స్థానిక ప్రత్యేకతను ప్రతిబింబించే ఆహార పదార్థాలకు ప్రాధాన్యం కల్పిస్తూ,వచ్చే ప్రతి పర్యాటకుడికి నాణ్యమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని బొగత జలపాతాన్ని రాష్ట్రస్థాయిలో ఆదర్శ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డిఎఫ్ఓ వికాస్ మీనా, టూరిజం అధికారి శివాజీ, అడిషనల్ డిఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి జులై 7 ప్రజా జ్యోతి :** వరంగల్ పోలీస్ కమిషనర్గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్వేతా రెడ్డి, ఐపీఎస్ ని మంగళవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి. మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన పోలీస్ కమిషనర్‌కు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు చేపట్టనున్న చర్యలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన శాంతిభద్రతల అంశాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం కొనసాగాలని ఎమ్మెల్యే కోరగా, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి పేర్కొన్నారు. ఈ మర్యాదపూర్వక సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.



## గుట్కా విక్రయిస్తే కఠిన చర్యలు



**హసన్‌పర్తి, జూలై 7 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల కేంద్రంలోని పాన్ దుకాణాలు, కిరాణా దుకాణాల్లో పోలీసులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హసన్‌పర్తి సీఐ ఎ. మహేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కాలు, మాదక పదార్థాలు నిల్వ ఉంచి విక్రయిస్తున్నారా అనే కోణంలో క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ ఎ.మహేందర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గుట్కాలు, నికోటిన్ కలిగిన పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక పదార్థాలను విక్రయించినా, నిల్వ ఉంచినా సంబంధిత వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిషేధిత పదార్థాలను రహస్యంగా విక్రయించే దుకాణ యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన నిబంధనల కింద చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. పాఠశాలల పరిసరాల్లో గుట్కాలు లేదా ఇతర మాదక పదార్థాల అక్రమ విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నీతి, నిజాయితికి దక్కినగౌరవం

రెండవసారి మండల అధ్యక్ష పదవి
సర్పంచ్ బద్దం సుగుణమ్మ



**రాయపర్తి జులై 7 ప్రజాజ్యోతి :** నీతి, న్యాయాన్ని నమ్ముకుని నిజాయితీగా పార్టీ కోసం నిరంతరం అహర్నిశలు కష్టపడి పార్టీ అది నాయకత్వం ఆదేశాలను శిరసావహిస్తూ, కార్యకర్తల కష్ట నష్టలలో పాలుపంచుకునే వ్యక్తిత్వం గల వ్యక్తి ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా జగన్నాథపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున, మా అందరి తరపున పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, గౌ" టీ పీ పీ సీ వైస్ ప్రసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆశీస్సులతోరెండవసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఈదులకంటి రవీందర్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలోబద్దం సుగుణమ్మ జగన్నాథపల్లి గ్రామ సర్పంచ్ గుగులోత్ వెంకన్న నాయక్ టీపీసీసీ సోషల్ మీడియ, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రాయపర్తి మండలం.కందుకూరి కృష్ణ జగన్నాథపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవశీ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడరు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాల క్రితం చిన్న గ్రామం ఇదిముడి గ్రామంలో ఏర్పాటైన ఎమ్మార్పీఎస్ అంచలంచలిగా సుదీర్ఘంగా దేశవ్యాప్తంగా విస్తరించి ఎన్నో సామాజిక ఉద్యమాలకు చిరునామాగా మారిందని వికలాంగులు వితంతులు వృద్ధులు ఆరోగ్యశ్రీ పథకం రేషన్ పెంపు లాంటి ఉద్యమాలను శ్రీకారం చుట్టి ఎస్సీ రిజర్వేషన్ సాధించి అదే కాకుండా ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ప్రమోషన్ కల్పించిన గొప్ప సంస్థ ఎమ్మార్పీఎస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనాబాను, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్కారి ప్రకాష్, బిజెపి సీనియర్ నాయకులు ఆకుల శ్రీధర్, బ్రాహ్మణపల్లి టిఆర్ఎస్ నాయకులు పేట దేవేందర్,జనసేన పార్టీ నాయకులు కాల్వ శేఖర్,బీసీ సంఘ సంక్షేమ శాఖ జాతీయ నాయకులు పంథాకాని శ్రీనివాస్,మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అమీన్, దళిత సంఘ సీనియర్ నాయకులు నల్లబుగ ధర్మయ్య, లింగాల సమ్మయ్య, వేమునూరి జక్కయ్య,వార్డు సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తూరు కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ప్రత్యేక పూజలు

**రాయపర్తి జూలై 7 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా 'రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో మంగళవారం కంఠమహేశ్వర స్వామి' దేవాలయం పండుగ ఉత్సవాలలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు దొమ్మటి సుభాష్ ఇంట్లో పండుగ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు పండుగ తెలిపిన .రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, మండల పార్టీ నాయకులు అశ్రఫ్ పాషా, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కలకోవ గ్రామ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం..

## వెంటనే పరిష్కారం చూపాలి



మునగాల, జూలై 07 (ప్రజా జ్యోతి): మునగాల మండలం కలకోవా గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండవ చంద్రయ్య ఆరోపించారు. గత నెల 25వ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలకోవా గ్రామానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను ఆయన లిఖితపూర్వకంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని మండల తహసీల్దార్, ఎంపీడీవో, విద్యుత్ శాఖ ఏఈలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అయితే కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి రోజులు గడుస్తున్నప్పటికీ గ్రామ సమస్యల పరిష్కారానికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని మండవ చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో ఫిర్యాదులు అందజేస్తే, సంబంధిత అధికారులు వాటిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను గౌరవించి సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి కలకోవా గ్రామంలోని పెండింగ్ సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి ప్రజావాణి లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు.

# ఆరోపణలు తప్ప అభివృద్ధి శూన్యం...

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ధ్వజమెత్తిన జూలకంటి

మిర్యాలగూడ, జులై 07,( ప్రజాజ్యోతి ): రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి ఆవగింజంత జరగలేదని, పరస్పర ఆరోపణలు తప్ప అభివృద్ధి శూన్యంగా ఉందనిy సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం నాడు కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు.కాంగ్రెస్




ప్రభుత్వం అప్పుల మీద అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధిపై భ్రమలు కల్పిస్తున్నారు తప్ప వారి కష్టాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ సైతం ఇదే బాటలో నడుస్తుందని అధికారం చేపట్టి 12 సంవత్సరాలుగడుస్తున్నా ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలిపారు. ప్రజలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును గమనిస్తు న్నారని సరైన సమయం లో సరైన సమాధానం ఇస్తారన్నారు. ప్రపంచ దేశాలు ఎర్రజెండా అవసరాన్ని గుర్తిస్తున్నా యని, అందుకు అనుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా మార్పులు వస్తున్నాయన్నారు. అమెరికా అధ్యక్షుడు సైతం ఒక సభలో మాట్లాడుతూ ప్రపంచానికి ఎర్రజెండా ప్రమాదం ఉందని పెట్టుబడి దారీ దేశాల్లో సైతం కమ్యూనిస్టుల ప్రభావం ఉందన్నారు. ఉదయం పూట జరిగిన రాజకీయ శిక్షణ తరగతులలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బండారు రవికుమార్ మతోన్మాదం – ప్రతిఘటన అనే అంశంపై వివరంగా విషయాలు వివరించారు.మధ్యాహ్నం జరిగిన తరగతులలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్ పార్టీ కార్యక్రమం పైన తరగతులు బోధించారు. శిక్షణ తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేష్,సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, తరగతులకు సిపిఎం జిల్లా కమిటీ రవి నాయక్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.

# ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ

## బి ఎల్ ఓ లు జాగ్రత్తగా ఓటర్ల సవరణ నిర్వహించాలి

### ఆర్డీఓ కృష్ణ రెడ్డి

భువనగిరి,జులై 7 (ప్రజాజ్యోతి): భువనగిరి మున్సిపాలిటీ లో ఎస్ ఐ ఆర్ పై,మున్సిపాలిటీ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్డీవో కృష్ణ రెడ్డి,పాల్గొని బి ఎల్ ఓ






లకు ఎస్ ఐ ఆర్ ఫారం ను ఎలా నింపాలనేది దిశా నిర్దేశం చేసి వారికి అవగాహన కల్పించారు.అదేవిధంగా ఎస్సె ఆర్ పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.అలాగే ప్రతి ఒక్క బిఎల్ఓ,కచ్చితంగా ప్రజల ఇంటికి వెళ్లి ఎస్సె ఆర్ ఫారంలు,అందజేసి పూర్తి చేసినాక వాటిని తిరిగి తీసుకోవాలని సూచించారు.. ఎక్కడ కూడా అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు..

# చేయూత దరఖాస్తుదారుల నిరీక్షణకు అధికారుల ఆలస్యం... ప్రజల్లో ఆగ్రహం

మునగాల, జూలై 07 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ పథకానికి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్న నేపథ్యంలో అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో మండల కార్యాలయాలకు తరలివస్తున్నారు. అయితే ప్రజలకు సేవలు అందించాల్సిన కొందరు అధికారులు సమయపాలన పాటించకపోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం 10 గంటలకు విధుల్లో ఉండాల్సిన అధికారులు మధ్యాహ్నం 12 గంటలు దాటినా కార్యాలయాలకు రాకపోవడంతో వృద్ధులు, మహిళలు, వికలాంగులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. చేయూత పింఛన్ దరఖాస్తులకు అవసరమైన జీపీఓ సంతకాలు, ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చిన ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆర్ఐ మంజుల కార్యాలయానికి ఆలస్యంగా రావడంతో పలువురు




బాధితులు ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు అడగగా, "వచ్చే వరకు వేచి ఉండండి" అనే విధంగా స్పందించినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సేవ కోసం నియమించబడిన అధికారులు కార్యాలయాలకు సకాలంలో హాజరుకాకపోవడం, ప్రశ్నించిన వారితో నిర్లక్ష్యంగా మాట్లాడడం ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే చర్యగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చేయూత పింఛన్ కోసం ఆశగా వచ్చిన అర్హులైన లబ్ధిదారులు అధికారుల నిర్లక్ష్యానికి బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన ఎమ్మార్వో సరిత, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలతో అనుచితంగా ప్రవర్తించినట్లు నిర్ధారణ అయితే సంబంధిత అధికారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్, కోదాడ ఆర్డీఓ వెంటనే జోక్యం చేసుకుని సమయపాలన పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు వెడల్పు పనులపై జి ఎం ఆర్ అధికారుల మౌనం.. ప్రజల్లో కలవరం

మునగాల, జూలై 07 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ పనుల పేరుతో జీఎంఆర్ అధికారులు చేపడుతున్న చర్యలు ప్రజల్లో తీవ్ర అయోమయం, ఆందోళనకు గురిచేస్తున్నాయి.



రోడ్డు వెడల్పు కోసం అధికారులు ఇటీవల కొలతలు చేపడుతుండగా, ఏ మేరకు భూములు లేదా నిర్మాణాలు ప్రభావితమవుతాయనే విషయంపై స్పష్టత లేకపోవడంతో వ్యాపారులు, ఇంటి యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు ప్రజా ప్రయోజనాల కోసం అవసరమే అయినప్పటికీ, పనుల వివరాలు, రహదారి సరిహద్దులు, ప్రభావిత ప్రాంతాలపై ముందస్తు సమాచారం ఇవ్వకుండా కొలతలు నిర్వహించడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రహదారికి ఆనుకుని ఉన్న దుకాణాలు, నివాస గృహాల యజమానులు తమ ఆస్తులకు నష్టం వాటిల్లుతుందేమోనన్న భయంతో ఉన్నారు. కొంతమంది వ్యాపారులు ఇప్పటికే రహదారి విస్తరణ పేరుతో తమ వ్యాపార భవనాలు తొలగించే పరిస్థితి వస్తుందా అనే సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు ప్రజలు రోడ్డు విస్తరణకు సంబంధించి అధికారిక నోటీసులు ఇవ్వకుండా కేవలం కొలతలు చేపట్టడం వల్ల అనేక అపోహలు వ్యాపిస్తున్నాయని పేర్కొంటున్నారు. అధికారులు ప్రజలతో సమావేశం నిర్వహించి రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి ప్రణాళిక, ఎంత మేర భూమి అవసరమవుతుందో, ఎవరెవరు ప్రభావితమవుతారో, నష్టపరిహారం అంశం ఎలా ఉంటుందో స్పష్టంగా వివరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆస్తులు, జీవనోపాధిపై ప్రభావం చూపే నిర్ణయాల విషయంలో పారదర్శకత పాటించి, ప్రజలకు పూర్తి సమాచారం అందించిన తరువాతే తదుపరి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జీఎంఆర్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని, రోడ్డు విస్తరణ పనులపై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని మండల కేంద్ర ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెటికి కార్పొరేషన్ చైర్మన్ డీవీ కీ మిల్లర్స్ అసోసియేషన్ ఘన సన్మానం

**వైభవంగా జరిగిన సత్కార కార్యక్రమం**

**డీవీ నాయకత్వంలో కార్పొరేషన్ అభ్యున్నతి సాధించాలి**

**వెంపటి మధు, ఓరుగంటి బ్రహ్మయ్య**

కోదాడ రూరల్ జూలై 7 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పెటికి కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ నాయకుడు దొంగరి వెంకటేశ్వర్లు (డీవీ) కీ ఘన సన్మానం జరిగింది. సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడి హోదాలో వెంపటి మధు, కోదాడ నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడి హోదాలో ఓరుగంటి బ్రహ్మయ్య సంయుక్తంగా ఈ సత్కార కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంపటి మధు మాట్లాడుతూ,పెటికి సామాజిక వర్గ సంక్షేమం కోసం, కాంగ్రెస్ పార్టీ కోసం దొంగరి వెంకటేశ్వర్లు సుదీర్ఘకాలంగా చేసిన పోరాటాలు, కృషి ఎనలేనివని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం తొలి చైర్మన్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డీవీ నాయకత్వంలో పెటికి కార్పొరేషన్ రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా ఎదుగుతుందని, పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి ఈ కార్పొరేషన్ ఎంతో తోడ్పడుతుందనే నమ్మకాన్ని వ్యక్తపరిచారు. అనంతరం కోదాడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓరుగంటి బ్రహ్మయ్య మాట్లాడుతూ,డీవీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం మన ప్రాంతానికి, ముఖ్యంగా మిల్లర్స్ అసోసియేషన్‌కు ఎంతో గర్వకారణమన్నారు. అందరినీ కలుపుకొని పోయే గుణమున్న డీవీ కి మిల్లర్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలోనే ప్రముఖ నాయకులు పశ్య నవీన్ రెడ్డి, జయప్రకాష్, బ్రహ్మయ్య మాట్లాడుతూ, డీవీ పదవీ కాలం విజయవంతంగా సాగాలని, ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు తనపై చూపిన అపారమైన ప్రేమాభిమానాలకు, చేసిన ఘన సత్కారానికి చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు సంతోషం వ్యక్తం చేస్తూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ప్రభుత్వం అప్పగించిన



ఈ బాధ్యతను అత్యంత నిష్టతో నిర్వహిస్తానని స్పష్టం చేశారు. కార్పొరేషన్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, సామాజిక వర్గాల ఆర్థికాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. తన సన్మానానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన వెంపటి మధు, ఓరుగంటి బ్రహ్మయ్య, పశ్య నవీన్ రెడ్డి, జయప్రకాష్, బ్రహ్మయ్య మరియు మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వర్తక వ్యాపార ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని డీవీ ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# ప్రజా ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత

**యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్**

**వందలాది మందికి ఉచిత పరీక్షలు - మందుల పంపిణీ**

**మర్రిగూడ మండల ప్రజల ప్రశంసల జల్లు**

మర్రిగూడ, జులై 07(ప్రజా జ్యోతి ): ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా, వారి ఆరోగ్యమే లక్ష్యంగా అవిరామంగా శ్రమిస్తున్న యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ సేవలను మర్రిగూడ మండల ప్రజలు కొనియాడుతున్నారు. నేటి రోజుల్లో ప్రజా ప్రతినిధులు అంటే కేవలం పదవులకే పరిమితం కాకుండా ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, వారి అవసరాలు తీర్చే నిజమైన సేవకులు అని నిరూపిస్తున్న కొద్దిమంది నాయకుల్లో సంతోష్ యాదవ్ ప్రథమ స్థానంలో నిలిచారు.తాను పుట్టి పెరిగిన మట్టి రుణం తీర్చుకోవాలనే గొప్ప ఆశయంతో, తన స్వగ్రామమైన యరగండ్లపల్లి ప్రజల ఆరోగ్యంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.గ్రామంలోని చాలా మంది పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల వల్ల సరైన వైద్యం చేయించుకోలేకపోతున్నారనే విషయాన్ని గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించారు.కామినేని





ఆసుపత్రి వైద్యుల సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. వందలాది మంది ప్రజలు పాల్గొని బి.పి,షుగర్,కంటి పరీక్షలు,సాధారణ ఆరోగ్య పరీక్షలను ఉచితంగా చేయించుకున్నారు.అనుభవజ్ఞులైన కామినేని ఆసుపత్రి వైద్యులు ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.అలాగే భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మెరుగైన వైద్య సలహాలను అందించారు.ఈ శిబిరం విజయవంతం కావడానికి సర్పంచ్ సంతోష్ యాదవ్ స్వయంగా పర్యవేక్షించి, అన్ని ఏర్పాట్లను దగ్గరుండి చూసుకున్నారు.

సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ చొరవను చూసిన మర్రిగూడ మండల ప్రజలు ఆయనపై అభినందనల జల్లు కురిపించారు.పదవి కోసం కాకుండా, ప్రజల కోసం మనస్ఫూర్తిగా పని చేసే నాయకుడు మాకు దొరకడం మా అదృష్టం అని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, చొరవ ఇతర ప్రజా ప్రతినిధులకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. పదవి లేని సమయంలోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన సంతోష్ యాదవ్ భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని మంచి పనులతో ప్రజలకు అండగా ఉంటారని గ్రామ ప్రజలు నమ్మకం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం, నాణ్యమైన విద్యతో పాటు గ్రామంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, గ్రామ ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, కామినేని ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మునగాలపోలీస్ స్టేషన్ ను ఆకస్మికతనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ

**ప్రజలకు అందుబాటులో_పోలీస్, బాధితులకుబరోసా**

**జాతీయ రహదారిపై రాత్రింబవళ్ళు పోలీస్ పెట్రోలింగ్**

**రహదారి భద్రత కు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు**

మునగాల జూన్ 07 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ మంగళవారం రోజు ఉదయం మునగాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి ఫిర్యాదుల నిర్వహణ, ఫిర్యాదులపై పోలీసు సేవలు, బాధితులతో పోలీసు వ్యవహరించి తీరు, రికార్డ్ నమోదు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితునికి భరోసా కల్పించే విధంగా రిసెప్షన్ సెంటర్ సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను




పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్, కేసుల స్థితిగతులు, సాంకేతికత సద్వినియోగం, సీసీ కెమెరాలు నిర్వహణ, సమస్యాత్మక వ్యక్తుల రికార్డుల నిర్వహణ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. సిబ్బంది పనితీరు, సేవల్లో సామర్థ్యం అంశాలను తనిఖీ చేశారు. జాతీయ రహదారి వెంట నిరంతరం గస్తీ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు పోలీసు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోలీసు సేవలో పనితీరును ప్రతి సిబ్బంది మెరుగుపరుచుకుని ఆధునిక పోలీస్ అనుసరిస్తూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారిపై రాత్రింబవళ్లు పోలీస్ శాఖ పెట్రోలింగ్ నిర్వహిస్తుందని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్ శాఖ పూర్తిస్థాయి నిగా వచ్చిందని వీటికి పాల్పడే వారినీ ఉపేక్షించమని అన్నారు. ఎస్పీ వెంట మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, ఏఎస్ఐ రత్నం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ పోస్టర్ ఆవిష్కరణ



పటాన్‌చెరు. (ప్రజాజ్యోతి) తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా మహాసభ ఈనెల 9వ తేదీన సంగారెడ్డి పట్టణంలోని టీఎన్ జి ఓ భవన్ లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు, రుమాండ్ల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కు సంబంధించిన పోస్టర్ ను స్థానిక జర్నలిస్టుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పర్స శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగారెడ్డిలో జరిగే జిల్లా స్థాయి సమావేశాల్లో జిల్లా కమిటీలు నియమించనున్నారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే తీర్మానాలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా అందరూ కలిసి పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మొదటిసారి సంగారెడ్డి జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలకబోతున్నామని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆయా సంస్థల్లో పని చేస్తున్న పాత్రికేయులు పాల్గొని.. జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నర్రా రామారావు, సయ్యద్ సులేమాన్, కాశీపతి, పత్తి నరసింహ, యాదగిరి,బసవేశ్వర్, బాలు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, మాజీద్ అలీ, మడపతి శేఖర్, వివేక్, కోటేష్, శివాజీ, ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 7: నారాయణఖేడ్ మండలంలోని జుక్కల్ శివారులో నూతనంగా నిర్మించనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ స్థలాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని సందర్శించిన ఆయన, స్థలానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించి భవన నిర్మాణ పనుల ప్రణాళికపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గ యువతకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి, సంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా ఏటీసీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. మంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువత భవిష్యత్తుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి, నాయకులు రమేష్ చౌహాన్, తహేర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన ఇండ్లకు బిల్లులు మంజూరు చేయాలి

● సబ్ కలెక్టర్‌కు జర్నలిస్టుల వినతి



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 7: నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సబ్ కలెక్టర్ ఉమ హారతికి జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల్లో పలువురు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారని, పూర్తయిన ఇండ్లకు నెంబర్లు కేటాయించి, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. కాలనీలో రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించి కాలనీని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై స్పందించిన సబ్ కలెక్టర్ ఉమ హారతి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అమృత్, శ్రీకాంత్, పుండరీకం, మధుసూదన్, ఖైసర్, గోవర్ధన్, శ్రీనివాస్, రమేష్, మజర్ ఖాన్, సంగప్ప, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులకు పెద్ద ఆస్తి..!

● కోహిర్ మండల విద్యాధికారి ఎండీ‌జాకిర్ హుస్సేన్

జహీరాబాద్, జూలై 07( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ మండల కోహిర్, విధార్థులే దేశ భవిష్యత్తు, తల్లిదండ్రుల పెద్దఅస్తి అని విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలంటే ఉపాధ్యాయులు కీలకు పాత్ర అన్నారు. కోహిర్ మండల విద్యాధికారి ఎండీ.జాకిర్ హుస్సేన్ 2026 -2027 విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు తేవడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతిలో భాగస్వములు అయి విద్యార్థుల పట్లా శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి ఎండీ.జాకిర్ హుస్సేన్ సూచించారు. విధార్థులు ఉన్నతమైన స్థాయికి పోవాలంటే ఉపాధ్యాయులు సూచించిన మార్గంలో నడవాలని సెల్ ఫోన్లకు విద్యార్థులను తల్లిదండ్రులు దూరంగా ఉంచాలని అన్నారు. విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు తేదీ 06-7-2026 నుండి 07-7-2026 కోహిర్ మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో తరగతి వారీగా ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎండీ .జాకిర్ హుస్సేన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు ఏ ప్రభు, ఆర్. శారదా, సుచరిత, షబానా వివిధ పాఠశాలను పర్యవేక్షించి విద్యార్థుల ప్రగతి పరిశీలించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచనలు సలహాలు చేయడం జరిగింది.



# ఐక్యతతో ఎన్నిక.. అభివృద్ధి వైపు జోగిపేట చేనేత సంఘం

● పోటీ కంటే సహకారానికే పెద్దపీట.. ఏకగ్రీవ కార్యవర్గంతో కొత్త ఆశలు





అందోలు (ప్రజాజ్యోతి): ఎన్నికలంటే సాధారణంగా పోటీలు, విభేదాలు కనిపిస్తాయి. అయితే జోగిపేట చేనేత సహకార సంఘంలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో సంఘంలో ఐక్యతకు పెద్దపీట పడింది. చేనేత కార్మికుల సంక్షేమం, సంఘ అభివృద్ధే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలనే నిర్ణయం సభ్యుల్లో కొత్త ఆశలను నింపుతోంది. చారిత్రక ప్రాధాన్యం కలిగిన జోగిపేట చేనేత సహకార సంఘానికి ఎన్నికల అధికారి విజారత్ అలీ ఆధ్వర్యంలో కార్యవర్గ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. పడిగే సత్యనారాయణ అధ్యక్షుడిగా, పద్మ అనంతరాజ్ ఉపాధ్యక్షుడిగా, తాటికొండ వెంకటేశం కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి ఆసక్తి చూపిన మెట్టు రమేష్, చిట్యాల మధుకు కోరం లేకపోవడంతో అవకాశం దక్కలేదు. అయినప్పటికీ వారు ఎన్నికల ఫలితాన్ని గౌరవిస్తూ నూతన కార్యవర్గానికి పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించడం సంఘంలో సానుకూల వాతావరణాన్ని తీసుకొచ్చింది. వ్యక్తిగత పదవుల కంటే చేనేత సంఘ అభివృద్ధే ముఖ్యమని వారు స్పష్టం చేశారు. కొత్త కార్యవర్గం ముందు చేనేత కార్మికుల సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, మార్కెటింగ్ అవకాశాల విస్తరణ, కార్మిక కుటుంబాల యువతకు ఉపాధి కల్పించడం వంటి అనేక సవాళ్లు ఉన్నాయి. ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని నూతన అధ్యక్షుడు పడిగే సత్యనారాయణ తెలిపారు. నూతన పాలకవర్గానికి డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు అభినందనలు తెలిపారు. సంఘ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఏకగ్రీవ ఎన్నికలతో ఏర్పడిన ఐక్యత, పరస్పర సహకారంతో ముందుకు సాగాలనే సంకల్పం జోగిపేట చేనేత సహకార సంఘానికి కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ ఐక్యతను అభివృద్ధిగా మలచగలిగితే చేనేత కార్మికుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావచ్చని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అండ

● ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి






నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 7: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా స్వావలంబన సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బాల సదనం కేంద్రంలో జిల్లా మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ శక్తి, బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ




సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహిళల రక్షణ, విద్య, సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ శక్తి మరియు బేటీ బచావో, బేటీ పడావో పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. మహిళలు గృహ బాధ్యతలకే పరిమితం కాకుండా, చేతివృత్తులను ఆధారంగా చేసుకుని స్వయం ఉపాధి పొందాలని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. అలాగే బాలికల విద్యను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళల సంక్షేమం, భద్రత కోసం తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత శాఖ అధికారులు బి. రాజు, కౌన్సిలర్లు షారుక్ ఖాన్, మహేష్ చౌహాన్, నాయకులు రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

● పీహెచ్సీలు, యూపీహెచ్సీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 7:--జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. జిల్లాలోని 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పీహెచ్సీ, యూపీహెచ్సీ వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల్లో తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విద్యుత్ వైరింగ్, లైటింగ్, ఫ్యాన్లు, ఇతర చిన్నచిన్న మరమ్మత్తులు చేపట్టేందుకు అవసరమైన అంచనా ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పీహెచ్సీని అన్ని విధాలుగా బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, లక్ష్య సాధనలో వెనుకబడిన ప్రాంతాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, ప్రజల్లో అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ అందేలా కృషి చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, డాక్టర్ శశాంక్, పీహెచ్సీ, యూపీహెచ్సీ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై బీజేపీ క్షేత్రస్థాయి వ్యూహం

● ఆందోల్ అసెంబ్లీ కోర్ కమిటీ సమావేశంలో కార్యాచరణకు రూపకల్పన





అందోలు, (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టంగా అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించింది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి బూత్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, పార్టీ యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు అందోల్ అసెంబ్లీ స్థాయి కోర్ కమిటీ సమావేశంలో కార్యాచరణకు రూపురేఖలు రూపొందించారు. జోగిపేట పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశానికి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో జరుగుతున్న ఓటరు జాబితా సవరణ పనులను పరిశీలిస్తూ, ఎదురవుతున్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై నాయకులతో చర్చించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా వెలుపల ఉండకుండా చూడాలని, పేర్ల తొలగింపులు, మార్పులు, కొత్త నమోదులు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా జరిగేలా బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎ-2లు), పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్‌ను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల దృష్టి**

ఇటీవలి కాలంలో ఓటరు జాబితా సవరణ రాజకీయంగా అత్యంత కీలక అంశంగా మారింది. ఈ నేపథ్యంలో 'సర్' ప్రక్రియను బీజేపీ అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవడం, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని చురుకుగా మార్చడం గమనార్హంగా మారింది. రాబోయే ఎన్నికలకు ముందుగానే బూత్ స్థాయిలో పటిష్టమైన వ్యవస్థను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోంది. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనంత్ రావు కులకర్ణి, ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట నర్సింహారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చంటి ప్రభు, అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు జగదీశ్, భూమయ్యతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బూత్ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సమావేశంలో నిర్ణయించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్

● 1485.75 కిలోల ఎండు గంజాయి, 5 కిలోల ఆల్ప్రాజోలంను ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా దహనం: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

సంగారెడ్డి ప్రజా జ్యోతి: జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం నమోదైన కేసులలో సీజ్ చేయబడిన ప్రభుత్వ నిషేధిత 1485.75 కిలోల ఎండు గంజాయి, 5 కిలోల ఆల్ప్రాజోలంను చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలలోని మెడీకేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..యన్.డి.పి.యస్. యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న ప్రభుత్వ నిషేధిత ఎండు గంజాయి, ఆల్ప్రాజోలంను ఈరోజు దహనం చేయడం జరిగిందని అన్నారు. కొందరు అక్రమార్జనలో భాగంగా అక్రమ ఆల్ప్రాజోలం తయారీ, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి లాగుతున్నారని అన్నారు. జిల్లాలో అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టడానికి జిల్లాలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీమ్స్ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ దాడులు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయించి, సరఫరా చేసినా, లేదా సాగు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ డ్రగ్ డిస్పోజల్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, మెడికేర్ ఎన్విరాన్‌మెంటల్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సంబంధిత ఎస్.హెచ్.ఓ. లు ఉన్నారు.





## స్వచ్ఛ తెలంగాణ లక్ష్యంగా విద్యార్థుల్లో పరిశుభ్రతపై చైతన్యం

☆ పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులే మార్గదర్శకులు

☆ తడి-పొడి చెత్త వేరు చేయండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి

వెల్దుర్తి, ప్రజాజ్యోతి, జూలై 07: వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు సాంబయ్య మరియు పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త చెత్త అనే నాలుగు రకాల వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే విధానాన్ని






వివరించారు. ఇళ్లలో, పాఠశాలల్లో ప్రత్యేక డస్ట్‌బిన్లను ఉపయోగించి చెత్తను సరైన విధంగా వర్గీకరిస్తే వ్యాధులను నివారించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని సూచించారు.అదేవిధంగా తడి--పొడి చెత్తను వేరు చేయడం, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటస్వామి, నర్సింహారెడ్డి, అర్చన, జయసుధ, అమూల్య, రాధికా ప్రియదర్శిని, రాము, చార్లెస్, సునీత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి నియామక పత్రం అందజేత

☆కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట, జులై 07 (ప్రజాజ్యోతి): తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఇటీవల నియమకమైన పంది రాజు ముదిరాజ్ కు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేస్తున్న నేపథ్యంలో, తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన పంది రాజు ముదిరాజ్ కు హైదరాబాద్ లోని తన నివాసంలో అధికారకంగా నియామక పత్రాన్ని అందజేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు, సేవలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. మండల అధ్యక్షుడిగా పంది రాజు ముదిరాజ్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుని కాంగ్రెస్ జెండాను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తారనే పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, తనపై




విశ్వాసం ఉంచి మండల కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేస్తూ, కార్యకర్తలకు అండగా నిలిచి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో పార్టీ నాయకత్వాన్ని బలోపేతం



చేయడానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ సమస్యల పట్ల, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ (అమర్) రెడ్డి, సర్పంచ్ రాంపురం రమేష్, నాయకులు చిలువేరి రాంరెడ్డి, చందా సత్తయ్య, పాత్కుల వెంకటేశం, ఉల్లెంగుల సాయి, పంది నర్సింలు, కనకయ్య, కృష్ణ గౌడ్, మెట్టు స్వామి, కన్నేశ్, స్వామి, చందు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి హామీ

తొగుట, జులై 07 (ప్రజాజ్యోతి): గత పదేళ్లుగా దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దుబ్బాక అభివృద్ధికి బాటలు పడ్డాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలో యంగ్ ఇండియా స్కూల్ మంజూరు చేసిన సందర్భంగా హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కలిసి సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో జరిగిన ఆయిల్ పామ్ ప్రారంభోత్సవం సందర్భంగా దుబ్బాక నియోజకవర్గానికి యంగ్ ఇండియా స్కూల్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి దుబ్బాక అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో పాటు యంగ్ ఇండియా స్కూల్ మంజూరు చేయాలని సీఎం ను కోరిన సందర్భంగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నేడు దుబ్బాక నియోజకవర్గానికి యంగ్ ఇండియా స్కూల్‌ను మంజూరు చేయడం పట్ల దుబ్బాక ప్రజల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దుబ్బాక నియోజకవర్గ విద్యాభివృద్ధికి ఇది ఒక కీలక ముందడుగు అని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇది నిదర్శనమని సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మరిన్ని నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే దిశగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.



☆ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

☆ దుబ్బాకకు యంగ్ ఇండియా స్కూల్ మంజూరు పట్ల సీఎం ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

☆ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దుబ్బాక అభివృద్ధి బాట

పరిశుభ్రతపై ప్రజా చైతన్యం

## మల్కాపూర్‌లో ప్రత్యేక కార్యక్రమం

☆ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్




తూప్రాన్, (ప్రజాజ్యోతి) జులై 07: తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నాలుగు రకాల చెత్త సేకరణపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు చెత్తను వర్గీకరించి అందించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ పరిశుభ్రత మరింత మెరుగుపడుతుందని వివరించారు. సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం, ముఖ్యంగా మహిళలు విజయవంతం చేయాలని కోరారు. శానిటేషన్ రంగంలో మల్కాపూర్ గ్రామం గతంలో జాతీయ స్థాయి అవార్డును సాధించి ప్రత్యేక గుర్తింపు పొందిందని గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో గ్రామాన్ని పరిశుభ్రతలో మరింత ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామ ప్రజల సహకారం, సమిష్టి కృషితో మల్కాపూర్‌ను పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి కొనసాగిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, పీఆర్ఏఈ మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, ఉప సర్పంచ్ స్వామి, ప్రధానోపాధ్యాయులు యాదగిరి, సురేందర్ రావు, పాలకవర్గ సభ్యులు కృష్ణ, వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బన్సీ నాయక్, మాజీ సర్పంచ్ స్వామి, మేకిన్ యువత ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

☆ సిపిఎం ఆధ్వర్యంలో సమస్యలపై క్షేత్రస్థాయి పర్యటనలు ☆ సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

సిద్దిపేట అర్బన్,జూలై 7(ప్రజాజ్యోతి):- విద్యా, వైద్య రంగాల్లో విచ్చలవిడి దోపిడి జరుగుతుశీదని, అధిక ఫీజులు, డొనేషన్ల రూపంలో కార్పొరేట్ విద్యా సంస్థలు దండుకుంటున్నాయని, విద్యా వైద్య రంగాలను ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటి సమావేశం కార్మిక కర్షకం భవనంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ విద్యా, వైద్యం తదితర ప్రజా సమస్యలపై ఈ నెల నుంచి ఆగష్టు వరకు క్షేత్ర స్థాయి పర్యటనలను సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టనున్నట్టు వెల్లడించారు. ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వ విద్యాలయాల వరకు ఏండ్ల తరబడి పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య కేవలం 16నుంచి 19లక్ష లు మాత్రమే ఉందన్నారు. తగినన్ని తరగతి గదులు, పర్నీచర్, టాయిలెట్లు, కాంపౌండ్ వాల్‌లు,క్రీడా సామాగ్రి, లైబ్రరీలు లేని పాఠశాలలు వేల సంఖ్యలో ఉన్నాయన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్యను




అందించాలని డిమాండ్ చేశారు. విద్యా సమస్యలపై ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కాలేజీలు,హాస్టళ్లలో పర్యటనలు, ప్రచార ఆందోళనలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు,ప్రొఫెసర్లు, నర్సులు,ల్యాబ్ టెక్నీషియన్లు తదితర సిబ్బంది కొరతతో పాటు నిధుల లేమి తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని విమర్శించారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రయివేటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారని, ప్రయివేటు ఆస్పత్రులలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. వర్షాకాల సీజన్ ప్రారంభమైందని ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని



సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ ,సంద బోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్ కుమార్, చొప్పరి రవికుమార్,బద్దిపడగ కృష్ణారెడ్డి,అత్తిని శారద, తిప్పారపు శ్రీనివాస్,జాలిగపు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం



దౌల్తాబాద్, జూలై 7 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ నూతనంగా ప్రకటించిన పార్టీ పదవుల నేపథ్యంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన జనగామ మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గణేష్ పంచమిలను మాచిన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేస్తానని అన్నారు. కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్, సాయి సత్తయ్యతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతనంగా నియమితులైన నాయకులకు అభినందనలు తెలిపారు.

## వరుస చైన్ స్నాచింగ్ కేసుల్లో అంతర్‌జిల్లా దొంగ అరెస్ట్

☆ రూ.7 లక్షల విలువైన బంగారం, వాహనం స్వాధీనం

కొండపాక, జూలై 7: (ప్రజా జ్యోతి ):-వరుస చైన్ స్నాచింగ్, దొంగతనాల కేసుల్లో నిందితుడైన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎల్లంపేటకు చెందిన కుంచం రాజు ను సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి సుమారు రూ.7 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఒక మోటార్‌సైకిల్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ ఎం. రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, దుద్దెడ టోల్‌గేట్ సమీపంలో మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడు లాక్కెళ్లిన కేసుతో పాటు ముస్తాబాద్, జనగామ ప్రాంతాల్లో జరిగిన కేసుల్లోనూ నిందితుడి ప్రమేయం ఉన్నట్లు విచారణలో తేలింది. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో అతడిని గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా



న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించి సిద్దిపేట జైలుకు తరలించింది. కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు. అలాగే అపరిచితులను నమ్మి వాహనాలపై ప్రయాణించవద్దని, ఇళ్లు, దుకాణాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

ప్రభుత్వ భూములకు

## సర్వే, ఫెన్సింగ్ చేపట్టాలి

☆ కలెక్టర్ హైమావతి



కొండపాక, జూలై 7: ప్రజాజ్యోతి ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడేందుకు సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తహసీల్దార్లను ఆదేశించారు.మంగళవారం కొండపాక, మండలంలోని విశ్వనాథపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు ,ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన కలెక్టర్, జిల్లాలోని అన్ని ప్రభుత్వ భూముల రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని సూచించారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములపై పూర్తి వివరాలు సేకరించి, అక్రమ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు భూముల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్, సర్వేయర్లు పాల్గొన్నారు.

## జూలై 10న విద్యాసంస్థల బందు జయప్రదం చేయండి

☆ ప్రైవేటు విద్యాసంస్థల యూనియన్ నాయకులకు వినతి

సిద్దిపేట అర్బన్, జూలై 7 (ప్రజాజ్యోతి):- విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని డిమాండ్ చేస్తూ ఈనెల 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి ఏఐపిఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ఆడేపు రవి లు అన్నారు. బందుకు సహకరించాలని కోరుతూ ప్రైవేట్ పాఠశాలల యూనియన్ నాయకులకు మంగళవారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కార్పొరేట్ కళాశాల పాఠశాలలలో



ఫీజుల దోపిడీ ఎక్కువైందని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జూలై 10న నిర్వహించే విద్యాసంస్థల బందుకు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజాస్వామ్యవాదులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అభిషేక్ భాను,నాయకులు నవదీప్, విజయ్, విక్రమ్, సాయి, చరణ్ తదితరులు పాల్గొన్నారు..

## 100% సబ్సిడీపై పత్తి

☆ 50% సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ

కొండపాక జూలై 7 (ప్రజా జ్యోతి ):-జాతీయ పత్తి సాగు మిషన్ , ఆత్మనిర్భర్ భారత్ మిషన్ కంది సాగు పథకాల కింద కుకునూర్‌పల్లి రైతు వేదికలో రైతులకు 100 శాతం సబ్సిడీపై పత్తి విత్తనాలు, 50 శాతం సబ్సిడీపై కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ సంయుక్తంగా రైతులకు విత్తనాలు అందజేశారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని అధికారులు రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఓ గోవిందరాజులు, ఏఈఓ శ్రీహరి, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత

– డా. మెతుకు ఆనంద్





**వికారాబాద్, జూలై 7 (ప్రజా జ్యోతి) :** ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత ముఖ్యమైన హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్ఓల సమక్షంలో నింపి వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఫారాలను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి సంబంధిత బిఎల్ఓలకు సమర్పించాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో, అర్హత లేని వారి పేర్లు ఓటరు జాబితా నుండి తొలగించడం కూడా అంతే ముఖ్యమని ఆయన తెలిపారు. బిఎల్ఓలు ఇంటింటికి వచ్చినప్పుడు వారికి పూర్తి సహకారం అందించాలని, అలాగే రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫారాలు సమర్పించే సమయంలో అవసరమైన ధృవపత్రాలను తప్పనిసరిగా జతచేయాలని ప్రజలకు ఆయన సూచించారు.

## ఎస్ఐఆర్ ఫారాల సేకరణ అప్‌లోడింగ్‌లో ప్రజలు సహకరించాలి

కౌన్సిలర్లు వార్ల రవీందర్, సమీనా మీర్ తాహేర్ అలీ





**పరిగి, జూలై 07 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 12, 13 వార్డులకు చెందిన పీఎస్ నెంబర్లు 211, 212, 213, 214, 215 పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ మరియు డిజిటలైజేషన్ (అప్‌లోడింగ్) కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ కౌన్సిలర్లు వార్ల రవీందర్, సమీనా మీర్ తాహేర్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ, ఆయా వార్డుల ఓటర్లు తమ ఎస్ఐఆర్ ఫారాలను త్వరితగతిన పూర్తి చేసి బీఎల్‌వోలకు సమర్పించాలని సూచించారు. ఫారం నింపడానికి అవసరమైన ఆధార్ కార్డు, గుర్తింపు పత్రాలు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు వారి సూచనలు తీసుకుని ఫారాలను సక్రమంగా నింపాలని, సమర్పించిన ఫారాల ప్రతిని తమ వద్ద భద్రపరుచుకోవాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని కౌన్సిలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి





**రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్ ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మంగళవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి. ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ ఆర్డిఓ, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జ్ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్, ప్రజాసంఘాల నుండి సిపిఐ పార్టీలో చేరికలు

– సిపిఐ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి




**రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ వ్యాపితంగా నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను గుర్తించి రంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యమాలను చూసి ఆకర్షించబడిన బిఆర్ఎస్ ఇతర ప్రజా సంఘాల నుండి మంగళవారం 50 మంది సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి సమక్షంలో సిపిఐలో చేరారు. శంషాబాద్ మండల ప్రాంతం ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన దండి రవికుమార్, గోపాల్ తోపాటు 50 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం పేద ప్రజల సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుంది. పేద ప్రజలు బ్రతకడానికి నివసించడానికి ఇండ్లు లేని వారికి 60 గజాల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్ల స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల పేరుమీద ప్రభుత్వం గుర్తించి ఐదు లక్షల రూపాయలు వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఇవ్వాలని. అనేక సమస్యల మీద పోరాడుతున్న పేద ప్రజలకు దిక్కు ఎర్రజెండా అన్నారు. శంషాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను గుర్తించి రాబోయే కాలంలో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తామని నర్రగిరి తెలిపారు. పార్టీలో చేరిన వారు. శివ యాదవ్, నరేష్ యాదవ్, బాలస్వామి, వెంకటయ్య, మహేష్, జంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్-2026 పనులపై అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ








– పరిగి నియోజకవర్గంలోని పలు పోలింగ్ స్టేషన్ల సందర్శన.. పురోగతిపై సమీక్ష

**పరిగి, జూలై 07 (ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో భాగంగా పరిగి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియపై అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత పర్యవేక్షణ చేపట్టారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నాటికి వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. ఎన్నికల శాఖ అధికారి బర్కత్‌పల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెం. 252ను సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నెం. 221 వద్ద క్షేత్ర పర్యటన నిర్వహించి బీఎల్ఓలు చేపడుతున్న పనులను తనిఖీ చేశారు. పరిగి మున్సిపల్ కమిషనర్ పరిగి పట్టణంలోని పోలింగ్ స్టేషన్ నెం. 209ను సందర్శించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అమలును పరిశీలించారు. పరిగి మండల నాయిబ్ తహసీల్దార్ గోవిందాపూర్ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెం. 229ను సందర్శించి ఎన్యూమరేషన్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. అదేవిధంగా డిప్యూటీ తహసీల్దార్ పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకుల్ గడ్డ ప్రాంతంలోని పోలింగ్ స్టేషన్ నెం. 222, 225లను సందర్శించి ఫారాల సేకరణ, డేటా నమోదు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతి ఇంటికి చేరుకొని అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయాలని, ఫారాల సేకరణలో నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు.

ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోపు విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రతి అర్హ ఓటరికి ఓటరు జాబితాలో స్థానం కల్పించేలా చర్యలు చేపట్టాలని అధికారులు స్పష్టం చేశారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**రంగారెడ్డి జూలై 7 (ప్రజాజ్యోతి) :** ఎమ్మార్పిఎస్ ఎల్బీ నగర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఎల్బి నగర్ మహనీయుల విగ్రహాలు దగ్గర ఏర్పాటు చేసిన కార్యమానికి ముఖ్య అతిధిగా బత్తిన సుధాకర్ మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి ఆవిర్భావ దినోత్సవం, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముడున్నారా దశబ్దలు ఉద్యమానికి మద్దతుగా నిలిచినా అన్ని వర్గాల సమాజంకి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 1994 జులై 7 ఆవిర్భావించిన జెండా పిడిత ప్రజల పక్షాన, ప్రభుత్వలతో మంద కృష్ణ మాదిగ నాయకత్వం ఉద్యమం చేసి వృద్దులు, వికలాంగుల, వితంతుల ఆరోగ్యశ్రీ వంటి పథకాలను సాధించిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉన్నది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిత్రం సైదులు, గద్దపాటి యాదయ్య మాదిగ, ఏంఎస్పి నాయకులు హేమంత్ గుప్త నాయకులు ప్రకాష్ మాదిగ, యాదగిరి మాదిగ, డివిజన్ నాయకులు రాజు, గిరి, నర్సిగ్ రావు, క్రాంతికుమార్, యాదయ్య, యాదయ్య ఏసు, దేవా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ముచ్చింతల్‌లో స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీని

## దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ సతీమణి జానకి శుక్లా





**రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సతీమణి జానకి శుక్లా మంగళవారం ఉదయం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీనీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె శ్రీ రామానుజాచార్యుల విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని 108 దివ్య దేశాలను, ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆమె ప్రత్యేకంగా పరిశీలించారు. ఆలయ నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికి, రామానుజాచార్యుల విశిష్టతను మరియు ఈ క్షేత్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఆధ్యాత్మిక పర్యటనలో ఆమె శ్రీ రామానుజాచార్యుల బోధనల పట్ల ఆసక్తిని కనబరిచారు.

### ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం

## డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలి

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేత
- జీవో నెంబర్ 641 ని వెంటనే రద్దు చేయాలి
- డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ – షాద్ నగర్ చౌరస్తాలో ఆందోళన,పాల్గొన్న ప్రజా ప్రతినిధులు నాయకులు





**కొత్తూర్ జులై 07 (ప్రజా జ్యోతి) :** డంపింగ్ యార్డ్ హటావో -- సిద్ధాపూర్ బచావో అనే నినాదంతో షాద్‌నగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మరియు ప్రతినిధులు పూలమాల వేసి వినతి పత్రం అందచేశారు.డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై మాట్లాడారు..సిద్ధాపూర్ ప్రాంతంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.జీవో నెంబర్ 641 ని వెంటనే రద్దు చేయాలని, డంపింగ్ యార్డ్ కారణంగా పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని,దుర్వాసన, వ్యాధుల వ్యాప్తి,వ్యవసాయ భూములకు నష్టం వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం,రైతుల జీవనాధారం,గ్రామాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,వంకాయల నారాయణ రెడ్డి,దేవేందర్ యాదవ్,డోలి రవీందర్,రామకృష్ణ,వడ్డే బాలయ్య,కౌన్సిర్లు మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నాయకులు లు నందారం అశోక్ యాదవ్,జె.శ్రీనివాస్ గౌడ్, మాదారం క్రిష్ణ,గోపాల్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,యుగంధర్,జూపల్లి శంకర్,కడాల శ్రీశైలం,శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,భైర్కాన్ పల్లి క్రిష్ణ,దినేష్ సాగర్,శివా చారి,మధుసూదన్ రెడ్డి రాందాస్ నాయక్,బిచ్య నాయక్, సంతోష్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

### ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) చొరవతో రాఘవేంద్ర కాలనీ,

## ఈస్ట్ కళ్యాణిపురి కాలనీల్లో విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం





**ఉప్పల్, జులై 7, (ప్రజాజ్యోతి) :** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ ఈస్ట్ కళ్యాణిపురి కాలనీలలో ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్య పై స్థానిక ప్రజల ఫిర్యాదులను స్వీకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) వెంటనే స్పందించి, హబ్సిగూడ సర్కిల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ స్థానిక ప్రజలకు అండగా నిలుస్తున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం.పరమేశ్వర్ రెడ్డి కూడా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించినట్లు ఇర్షాద్ ఖాన్ తెలిపారు. ఏడీఈ రవీందర్, ఏఈ నిఖిల్ వెంటనే స్పందించి, సంబంధిత సిబ్బందితో కలిసి రెండు కాలనీల లోని సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్న పాత విద్యుత్ తీగలను పూర్తిగా తొలగించి, రెండు కాలనీలకు కొత్త కేబుల్ వైర్లను మంజూరు చేసి, విద్యుత్ స్తంభాలపై సురక్షితంగా కొత్త కేబుల్ వైర్లను ఏర్పాటు చేసి పనులను పూర్తి చేశారు. కేవలం ఒకే రోజులో సమస్యను పరిష్కరించడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చూపిన ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ను కాలనీ వాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) మాట్లాడుతూ, వెంటనే స్పందించి పనులను పూర్తి చేసిన ఏడీఈ రవీందర్ ఏఈ నిఖిల్ విద్యుత్ శాఖ సిబ్బం దికి, అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం అంది స్తున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం.పరమేశ్వర్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కా రం కోసం నిరంతరం కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని, బీర ప్పగడ్డ డివిజన్ అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పేర్కొన్నారు.

## క్రిస్టియన్లకు ఆర్థిక తోడ్పాటు పథకం దరఖాస్తులు ప్రారంభం

– మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం సుధీర్



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 7(ప్రజా జ్యోతి) :** జిల్లాలోని అర్హులైన క్రిస్టియన్ నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన క్రిస్టియన్ ఆర్థిక తోడ్పాటు పథకానికి దరఖాస్తులు ప్రారంభమైనట్లు జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ అధికారి ఎం.సుధీర్ తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ పథకం కింద చిన్న వ్యాపార యూనిట్లకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుట్టు యంత్రాలు, ఈ-బైక్‌లు, ఈ-స్కూటీలు, మోటార్ బైక్ యూనిట్లు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, పట్టణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ.2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలలోపు ఉన్న నిరుద్యోగులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. దరఖాస్తులు నేటి నుండి జూలై 18 సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్‌లో సమర్పించవచ్చని, tsobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా అప్లై చేయాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం వికారాబాద్ జిల్లా ఐడీఓసీ లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## 90 శాతం లోపు నమోదు ఉన్న బూత్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మున్సిపల్ కమిషనర్ కే.మల్లేష్



**పరిగి, జూలై 07 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కే.మల్లేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ట ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించిన కమిషనర్, ఓటర్ల నమోదు పురోగతి, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 90 శాతం కంటే తక్కువ నమోదు ఉన్న పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక శ్రద్ధ సారించాలని అధికారులకు సూచించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఉన్న లోపాలను అధిగమించేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై చర్చించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే దిశగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్నారని, వారికి రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక నాయకులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, నమోదైన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ల కోసం 'హర్ ఘర్ ఎంఎఫ్‌డీ'



**హైదరాబాద్, జూలై 07 (ప్రజా జ్యోతి) :** మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ల(ఎంఎఫ్డీ) సంఖ్యను పెంచి, కొత్త తరం డిస్ట్రిబ్యూటర్లను తయారు చేయాలనే లక్ష్యంతో అసెట్ ప్లస్ దేశ వ్యాప్తంగా 'హర్ ఘర్ ఎంఎఫ్‌డీ' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అసెట్ ప్లస్ సీఈఓ, కో-ఫౌండర్ విశ్రాంత్ సురేష్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీటీవో అవనీష్ రాజ్ తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ ఎండీ, సీఈఓ నవనీత్ మునోత్, కోటక్ మహీంద్రా ఏఎంసీ ఎండీ నీలేష్ షా, ఈడల్‌వైస్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈఓ రాధికా గుప్తా, సుందరం మ్యూచువల్ ఫండ్ మాజీ ఎండీ, సీఈఓ సునీల్ సుబ్రహ్మణ్యం సమక్షంలో ప్రారంభించినట్లు తెలిపారు. మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూషన్‌ను దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు ఉన్న వృత్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. డిస్ట్రిబ్యూటర్లకు అవసరమైన సమాచారం, శిక్షణ, ఏఐ ఆధారిత టూల్స్‌ను ఒకే వేదికపై ఉచితంగా అందించేందుకు ఈ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించినట్లు తెలిపారు.

## 15లోగా ఎస్ఐఆర్ ఫారాలు సమర్పించాలి

ప్రజలకు మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి విజ్ఞప్తి



**చేవెళ్ల జూలై 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్-- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం కొనసాగుతోందని మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ఆధారంగా పంపిణీ చేసిన ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి ఈ నెల 15వ తేదీలోగా సంబంధిత బీఎల్‌వోలకు సమర్పించాలని కోరారు. ఫారాల పూరణ, సమర్పణకు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సదుపాయాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి విజ్ఞప్తి చేశారు.

## సహకార అర్బన్ బ్యాంక్ పీఐసీ కమిటీ బాధ్యతల స్వీకరణ

- ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు పాత కమిటీ యథావిధిగా కొనసాగింపు
- పర్సన్ ఇన్ ఛార్జ్ (పీఐసీ) కమిటీ చైర్మన్‌గా గడ్డం విలాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

కరీంనగర్ టౌన్ జులై 7( ప్రజా జ్యోతి )
కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పర్సన్ ఇన్-ఛార్జ్ (పీఐసీ) కమిటీ చైర్మన్‌గా గడ్డం విలాస్ రెడ్డి మంగళవారం బాధ్యతలు



స్వీకరించారు. వరంగల్ సహకార ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఎన్నికలకు ముందు ఉన్న పీఐసీ కమిటీని యథావిధిగా కొనసాగించాలని ఉత్తర్వులు జారీ కావడంతో కమిటీ అధికారికంగా బాధ్యతలు చేపట్టింది.కమిటీ సభ్యులుగా మడుపు మోహన్, లక్ష్మణ్ రాజు, విద్యాసాగర్, సందీప్, ముక్క భాస్కర్, ముల లక్ష్మి , షామియోద్దీన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్క రాజు బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రధాన కార్యనిర్వాహక అధికారి నునుగొండ శ్రీనివాస్, శాఖ మేనేజర్ ఎలుక సుధాకర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫారం ఇవ్వకుంటే ఓటు గల్లంతే..!

కొడిమ్యాల,జూలై 07,(ప్రజాజ్యోతి):
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరికి ఎన్నికల సంఘం పంపిణీ చేసిన ఫారాలను తప్పనిసరిగా నింపి సంబంధిత బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో)కి అందజేయాలని తహసీల్దార్ నరేష్ సూచించారు.
2002 ఓటరు జాబితా వివరాల ఆధారంగా ఫారాన్ని పూర్తిగా నింపి, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫొటో జతచేసి నిర్ణీత గడువులోగా సమర్పించాలని తెలిపారు. గ్రామాల్లోని యువత, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) ప్రతి ఓటరికి ఫారం నింపడంలో సహకరించి, బీఎల్‌వోలకు చేరేలా చూడాలని కోరారు.
ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లు జూలై 31న ప్రచురించే ముసాయిదా ఓటరు జాబితాలో కనిపించకపోయే అవకాశం ఉందని ఎమ్మార్వో తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, గడువులోగా ఫారాలు సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఎమ్మార్వో తెలిపారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం,మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు..

ఎండపల్లి జులై 07,ప్రజా జ్యోతి
మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32 వ ఆవిర్భావ దినోత్సవాన్ని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన



వేడుకలను ఉమ్మడి వెల్లటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ, సామాజిక న్యాయం సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఎన్నో ఏళ్లుగా నిరంతర పోరాటంతో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని జాతీయ స్థాయిలో చర్చకు తీసుకెళ్లడంలో తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ సాధించడంలో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర పోషించిందని అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం జరిగిన ఉద్యమాలను పలువురు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమం...

గంభీరావుపేట జూలై 7 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం "వన మహోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారంగా ప్రతి సంవత్సరం జూలై మొదటి వారంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్.ప్రొఫెసర్. శ్రీమతి. వి.విజయలక్ష్మి ప్రారంభించారు.
ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,



ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ సమతుల్యతను మరియు జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని హితవు పలికారు.
కళాశాల ఆవరణములో ఈరోజు వృక్ష శాస్త్ర అధ్యాపకులు సూచరణ్ సౌజన్యంతో 30 రకాల మొక్కలను నాటారు. అందులో కొన్ని పూల మొక్కలు మరికొన్ని ఔషధ మొక్కలను కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు కలిసిమొక్కలను నాటడం జరిగింది.
ఈ వన మహోత్సవ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఆంజనేయులు,పాక ధర్మపురి,శ్రావణ్ కుమార్, ఆది విష్ణు, వి వాణి, కెవి.బిక్షమయ్య, బి.శ్రీనివాస్, మనోహర్,కృష్ణ ప్రసాద్, మహేష్,భార్గవి, దీపిక తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శాస్త్రీయ యాజమాన్యంతో మామిడి దిగుబడుల పెంపు సాధ్యం

రాయికల్, జూలై 07 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మామిడి సాగుపై జిల్లా స్థాయి అవగాహన





సదస్సు నిర్వహించారు. గత నాలుగేళ్లుగా మామిడి దిగుబడులు తగ్గడంతో రైతులు తోటలను తొలగించే పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి కట్ట లత మాట్లాడుతూ శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా మామిడి దిగుబడులను గణనీయంగా పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. పంట కోత పూర్తయిన 15 రోజుల తర్వాత నుంచి జూలై నెలాఖరు వరకు కొమ్మల కత్తిరింపులు చేపట్టాలని, తోట మధ్యలో నిలబడినప్పుడు సూర్యరశ్మి కనీసం 50 శాతం మేర నేలపై పడేలా చెట్లను తీర్చిదిద్దాలని తెలిపారు. కత్తులు, గొడ్డళ్లు కాకుండా రంపంతోనే కత్తిరింపులు చేయాలని, అనంతరం కత్తిరించిన భాగాలపై బోర్డో పేస్ట్ పూయాలని సూచించారు. కాండం పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. క్లోరోపైరిఫాస్ కలిపి కాండంపై పిచికారీ చేయాలని, బిందు సేద్యం ద్వారా నీటి యాజమాన్యం చేపట్టాలని వివరించారు. ప్రతి చెట్టుకు ఒకటి లేదా రెండు డ్రిప్ లైన్లను చెట్టు నుంచి ఐదు అడుగుల దూరంలో ఏర్పాటు చేసి అవసరమైన మేర నీటిని అందించాలని రైతులకు సూచించారు. మామిడి తోటల సంరక్షణ, శాస్త్రీయ సాగు విధానాలు, దిగుబడుల పెంపునకు అనుసరించాల్సిన మెళకువలపై అధికారులు
రైతులకు అవగాహన కల్పించారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట జూలై 7 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి 61 వ జన్మదిన వేడుకలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. పలువురు నాయకులు మాట్లాడుతూ,, మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు ఎన్నో వొడిదోడుగులను ఆదిగమించి రాజకీయ ప్రాలోబాలకు తలోగ్గాక తన జాతి లక్ష్యం కోసం ప్రాణ త్యాగానికి సైతం లెక్క చేయకుండా వర్గీకరణ సాధించిన అభినవ అంబెద్కర్ మంద కృష్ణ మాదిగ అని , వర్గీకరణ పోరాటం తో పాటు సమాజం లో జరుగుతున్న ప్రతి సమస్య పై తన మద్దత్తు తెలుపుతూ సబ్బండా వర్గాలకు జనాభా ధమాషా ప్రకారం అన్ని రంగాలలో హక్కులు లభించాలని చెప్పిన ఏకైక ఉద్యమ నాయకుడు, అని అన్నారు. అనంతరం ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు అంబెద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు ఇరిగి భాను ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు అంబెద్కర్ సంఘాల మండల



అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్, ఎమ్మార్పిఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ,ఇరిగి సందీప్,సీనియర్ నాయకులు ఎర్రోళ్ల భీమ్ రావ్, ఇరిగి పర్శరాములు, రాఘవపురం వెంకటేష్,ఎర్రోళ్ల శ్రీహరి,శనిగరపు చంద్రం, ఇరిగి బాబు, కొంకటి కిషన్,బోధనాకరి మహేష్, దమ్మన్నపేట గ్రామశాఖ అధ్యక్షులు గుండెల్లి బాలరాజు,అవునూరి దేవయ్య, మంగళి బాలరాజ్,మంగళి సాయిలు, మంగళి చిన్న బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై రైతుల తరఫున పోరాటం కొనసాగిస్తాం: మెంగని మనోహర్

ముస్తాబాద్, జులై 7 ( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ అధ్యక్షుడు మెంగని మనోహర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతుల ఉసురు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారును ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఒక యూరియా బస్తా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని, వ్యవసాయానికి అవసరమైన యూరియా, దుక్కిమందులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతు బంధు, రైతు బీమా, సకాలంలో యూరియా, దుక్కిమందుల సరఫరా, వడ్ల కొనుగోలు, రైతుల ఖాతాల్లో సకాలంలో చెల్లింపులు జరిగేవని, కానీ ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల కోసం పోరాడుతున్న తమపై ఎన్ని అక్రమ



కేసులు పెట్టినా భయపడబోమని, అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనని మెంగని మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా, దుక్కిమందులు అందే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొమ్మెట రాజు, శీలం వెంకటేష్, జహంగీర్, తుమ్మలపల్లి శేఖర్, వల్లెపు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అవగాహన కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

- ప్రతి ఓటు అత్యంత కీలకం
- సర్ ప్రక్రియ గడువు పెంచాలని డిమాండ్
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

చొప్పదండి, జూలై 7 (ప్రజా జ్యోతి):
ఓటర్లకు సర్ పై అవగాహన కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఓటర్ల జాబితాను సరిచేయడానికి, తొలగింపులను నివారించడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఓటరు నమోదు, ఓటు వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో స్థానిక బూత్ లెవల్ అధికారులను కలిసి లేదా అధికారిక పోర్టల్ ద్వారా తనిఖీ చేసుకోవాలని అన్నారు.ఈ సర్ తో వృద్ధులు, నిరక్షరాస్యులు, కొత్తగా పెళ్లయి అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు, తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వారికి పూర్తిగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బిఎల్ఓ లదే అన్నారు.ఇప్పటివరకు రాష్ట్రములో ఇంతవరకు సర్ ప్రక్రియలో ఓటర్ల నమోదు శాతం ఎంత



మేరకు అయిందో ప్రభుత్వం తెలపడం లేదని, ఎంత వరకు సజావుగా సాగుతుందో అర్థం కావడం లేదని అన్నారు.కేంద్ర ఎన్నికలు ఇచ్చే మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించి మనం కూడా అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే భారీ నష్టం జరుగుతుందని అన్నారు.

## గంభీరావుపేట మండలంలో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

గంభీరావుపేట జూలై 7 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండలంలో మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ మరియు స్థానిక ఎస్.ఐ. శ్రీకాంత్ తో కలిసి మంగళవారం రోజున ఎరువులు, విత్తనాలు మరియు పురుగుమందుల విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్, విత్తనాల స్టాక్ రిజిస్టర్, పురుగుమందుల స్టాక్ రిజిస్టర్, విక్రయ రికార్డులు, లైసెన్సులు, నిల్వలు మరియు బిల్లుల జారీ విధానాన్ని పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న నిల్వలు రిజిస్టర్లలో నమోదైన వివరాలతో సరిపోల్చి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు నిర్ణీత ధరలకే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు విక్రయించాలని, ప్రతి విక్రయానికి బిల్లు ఇవ్వాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగావ్యవహరించినట్లయితే ఎరువుల (నియంత్రణ) ఉత్తర్వులు, విత్తనాల చట్టం మరియు పురుగుమందుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఏవైనా అక్రమాలుగమనించినట్లయితే వెంటనే మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని రైతులను కోరారు.



## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం,

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సింహాచలం జగన్,

ఎండపల్లి,జులై 07,ప్రజా జ్యోతి
రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆరోపించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని రాజారాంపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం



నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,కాలేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి నుండి నీటిని తక్షణమే విడుదల చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని , ఇప్పుడు నారు మడులకు నీరు ఇవ్వకుంటే నారు పంట వేసినంక రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ,ప్రభుత్వం సమాధానం చెప్పాలని రైతులను ఆదుకోవడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని త్వరితగతిన ప్రభుత్వం, అధికారులు వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి రైతులకు నీరు విడుదల చేయాలని,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సింహాచలం జగన్, రాజారాంపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం, బిఆర్ఎస్ నాయకులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చి.. ప్రమాదాలకు చెక్

కొడిమ్యాల,జూలై 07,(ప్రజాజ్యోతి):
జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై కొడిమ్యాల మండలం తుర్కషినగర్ గ్రామ సమీపంలోని రైల్వే గేట్ వద్ద ఏర్పడిన



ప్రమాదకర గుంతలను సర్పంచ్ సాధియా భర్త, కాంగ్రెస్ నాయకుడు షేక్ హుస్సేన్ మంగళవారం స్వచ్ఛందంగా పూడ్చివేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో రహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో పాటు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన షేక్ హుస్సేన్ స్వయంగా గుంతలను పూడ్చించి రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదని, సంబంధిత అధికారులు శాశ్వత మరమ్మతులు చేపట్టి రహదారిని పూర్తిగా బాగు చేయాలని కోరారు.

## వేములవాడలో లంపి వ్యాధి నివారణకు ఉచిత టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపాల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,జులై,7:ప్రజాజ్యోతి.
వేములవాడ మున్సిపాల్ 15 వ వార్డ్ లో ఆవు జాతి పశువులను లంపి స్కిన్ డిసీజ్,నుంచి రక్షించేందుకు హన్మక్కపల్లిలో ఉచిత టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, పాడి రైతులు



తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. లంపి వ్యాధి నివారణలో టీకాలు అత్యంత ప్రభావవంతమైనవని తెలిపారు. ఈ సందర్భంగా పాడి రైతులకు లంపి వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, పశువుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు రైతులు తమ పశువులకు ఉచితంగా టీకాలు వేయించుకొని సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ పశు వైద్య అధికారి డాక్టర్ రామకృష్ణ సాడిగె, పశువైద్య సిబ్బంది శంకర్ గౌడ్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ రాంరెడ్డి, గోపాల మిత్రలు రాజు, శ్రీనివాస్, పాడి రైతులు బుర్ర ఎల్లయ్య, ఉమాపతి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ అండ.. ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేత

వీణవంక, జూలై 7 (ప్రజాజ్యోతి):
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం దేశాయ్‌పల్లి గ్రామానికి చెందిన కొయ్యడ రాజమ్మ (85) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెకు అత్యవసరంగా ఆక్సిజన్ కాన్సెంట్రేటర్



అవసరమైంది. ఈ విషయాన్ని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత దృష్టికి తీసుకెళ్లగా, ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) చొరవతో రాజమ్మకు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, గత పదేళ్లుగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో పేద ప్రజలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వికలాంగులకు జైపూర్ ఫుట్లు, వయోవృద్ధులకు వీల్‌చైర్లు పంపిణీ చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, హరితహారం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, పల్లెబోయిన రాజ్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు ఆలయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు.

## పేద విద్యార్థులకు చేయూతగా సుధారాణి

☆ సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల
☆ సత్తుపల్లి లోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో, విద్యార్థుల నోట్సులు పంపిణీ



**సత్తుపల్లి జూలై07 (ప్రజాజ్యోతి)** పేద విద్యార్థులకు చేయూత అందించాలని సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి అన్నారు. ఎన్టీఆర్ కాలనీలోని లోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం153 మంది విద్యార్థులకు నోట్స్ లు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో ఔషధ మొక్కలు నాటి,మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని, అప్పుడే వారు చదువులో రాణింగలుగుతారని సుధారాణి అన్నారు. విద్యను మించింది ఏదీ లేదని, పేదరికం వల్ల ఏ ఒక్కరూ చదువుకు దూరం కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు లాల్ అహ్మద్,ఉపాధ్యాయులు శేషు కుమార్ నరసింహారావు,లక్ష్మీ, లావణ్య,విజయ పాల్గొన్నారు.

## కొంగరలో 200 ఏళ్ల నాటి అమ్మవారు విగ్రహం లభ్యం

☆ గ్రామస్తులు ప్రత్యేక పూజలు
☆ దేవాదాయ శాఖ అధికారుల సందర్శన



**నేలకొండపల్లి, జులై 7 ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కరొంగర గ్రామంలో 200 ఏళ్ల నాటి అమ్మవారి విగ్రహం లభ్యమైంది. రఘునాథ్ భట్టర్ అనే రైతు పొలంలో మట్టి చదును చేస్తుండుగా...200 ఏళ్ల నాటి విగ్రహం బయటపడింది. మట్టి తో పాటు జేసీబీ ద్వారా మట్టి కుప్పల లో విగ్రహం వెళ్లింది. మట్టి ని చదును చేస్తుండుగా...విగ్రహం ను చూసి ఖంగుతిన్నారు. భయంతో ఎక్కడ నుంచి తెచ్చారో అక్కడ కు తీసుకెళ్లి వదిలేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పురాతన కాలం నాటి విగ్రహం గా గుర్తించి పుసుపు, కుంకమ లు చల్లి...అమ్మవారికి చీర, చారే,, పూలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. పురాతన విగ్రహం ను తిలకించేందుకు చుట్టు ప్రక్కల ప్రజలు భారీగా తరలివస్తున్నారు. కాగా విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ అధికారులు ఘటనా స్థలం'కు చేరుకుని విగ్రహం యెక్క వివరాలను సేకరించారు. విగ్రహం లభించిన చోట ఒక పెద్ద గ్రామంలో ఉండేదని...ఇంకా ఇక్కడ మరో 6 విగ్రహాలు ఉండే అవకాశం ఉందని పలువురు వేదపండితులు, అర్చకులు పేర్కొంటున్నారు.

## 20 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నోటఫికేషన్‌ను జారీ చేయాలి

బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు

**నేలకొండపల్లి, జులై 7 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో 20 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని నేలకొండపల్లి బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



కేవలం 7,347 వేల పోలీస్ ఉద్యోగాలకే నోటిఫికేషన్ జారీ చేసి చేతులు దులుపుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో సుమారు 19 వేల పైగా పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నట్టు ఆర్టిఐ ద్వారా బహిర్గతమవటమే కాక, తెలంగాణ రాష్ట్ర డీజిపి సీ. వి. ఆనంద్ తన నివేదిక లో వెల్లడించారు. కానీ కేవలం 7,347 వేల పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామనడం సరైంది కాదన్నారు. ఈ నోటిఫికేషన్ వల్ల 15 లక్షల మంది అభ్యర్థులు నైరాశ్యంలోకి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత తీవ్ర అగ్రహంతో ఉన్నారని, ఇప్పటికైనా వారికి ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

## భూ రీ సర్వే పై అవగాహన సదస్సు



**గుండాల జులై 7 ప్రజాజ్యోతి** భూ రి సర్వే పై గుండాల గ్రామపంచాయతీలో అవగాహన సదస్సు నిర్వహించారు. గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్ కోరం సీతారాములు అధ్యక్షతన జరిగిన అవగాహన సభలో జిల్లా సర్వే అధికారి శ్రీనివాస్, గుండాల తాసిల్దార్ బత్తిని సంగీత భూ సర్వే పై అవగాహన కల్పించారు ప్రజలు అడిగిన వివిధ



సమస్యలపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు భూ సర్వే పై ఎలాంటి అపోహ పడుద్దంటూ ఈ సర్వే ద్వారా అనేక సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని, ప్రజలు సహకరించి భూరి సర్వేలో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శివకృష్ణ. ఉప సర్పంచ్ పార్టీ పాపారావు, వార్డు సభ్యులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ కట్టుబడి ఉంది

☆ ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్‌చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ తెలిపారు. ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత,పరిశుభ్రత, నిల్వ విధానాలు, వంటశాల నిర్వహణ,ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు ఆహార పదార్థాల చట్టబద్ధ (లాఫ్) నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ శరత్ మాట్లాడుతూ,ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన,నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు,రెస్టారెంట్లు,బేకరీలు,స్వీట్ షాపులు, ఇతర



ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు,నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని,ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత, నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని,



నాసిరకం, కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గంగారం ఆరాధ్యుడు చిట్టి నాయన ఎమ్మెల్యే రాగమయి

☆ పండుగలా దాసరి పుట్టినరోజు వేడుకలు ☆ పాఠశాలకు బల్లలు, పంచాయతీకి ట్రాక్టర్ వితరణ
☆ దాసరి కుటుంబానికి అండగా ఉంటా..వారు అడిగింది ఇస్తాను ఎమ్మెల్యే

**సత్తుపల్లి జూలై07(ప్రజా జ్యోతి)** కోట్లకు సంపాదన ఉన్నా, ఎకౌంట్లో లక్షల రూపాయలు బ్యాలెన్స్ ఉన్నా,ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఉండే పరిస్థితుల్లో, నేటి ఆధునిక సమాజంలో స్వార్థంతో కూడిన, మనుషుల మధ్య ఒక రూపాయి ఖర్చు పెట్టాలంటే ప్రాణాలు పోతాయా అనే దృక్పథంతో చాలామంది ఉంటారు, కానీ నూటికి తక్కువ మంది దానం చేయాలని గొప్ప పేరు, సంపాదించుకోవాలనే తపన,ఏదో కొందరికి మాత్రమే అదృష్టం వరిస్తుందని, అలానే సేవ







చేయాలనే దృక్పథంతో చిన్ననాటి నుంచి ఉండాలని, ఆ దృక్పథంతోనే గంగారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి జన్మదిన వేడుకలు మంగళవారం గంగారం గ్రామంలో పండుగ వాతావరణం లో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని గంగారం గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. ముందుగా దాసరి కుటుంబం గ్రామపంచాయతీకి వితరణ చేసిన ట్రాక్టర్, మధుబాబు చిన్నారులకు అందించిన బాలలను ఆమె ప్రారంభించారు. పాఠశాల ఆవరణ మొత్తం కలియతిరిగి,గ్రీన్ బోర్డ్, పెయింటింగ్ పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్టి నాయన లాంటి కుటుంబం గంగారంలో ఉండటం ,గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టమని, గంగారావు శ్రీమంతుడు దాసరి కుటుంబం అని, చుట్టుపక్కల పాఠశాలలకు బల్లలు,నోట్ బుక్స్, కమ్యూనిటీ హాల్స్, గుడి, చర్చి, బతుకమ్మ ఘాట్, డ్రైనేజీ వ్యవస్థ,సిసి రోడ్లు, కరెంటు లైన్ ,వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం కోసం బోర్లు వేపించడం వంటి బృహత్తరమైన కార్యక్రమాలు నిర్మించి,వాటి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం, పేద ప్రజలు ఇబ్బంది పడకూడదు, వారికి ఏ సౌకర్యం కావాలంటే వాటిని ఏర్పాటు చేసి,చదువుపై దృష్టి సారించి,విద్యార్థులకు ఏ లోటు లేకుండా దాసరి వెంకటరామిరెడ్డి వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి తండ్రి బాటలో అనుసరిస్తూ,ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, తనదైన శైలి ముద్ర గంగారం గ్రామంలో చిరస్థాయిలో ఉంచుకున్నారని అన్నారు. గంగారం గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ఆయన పుట్టినరోజు సందర్భంగా అందించడం, పాఠశాల విద్యార్థులకు కింద కూర్చోకూడదని, వారికి మౌలిక వసతులు కల్పించే దిశలో బల్లలు అందించడం,గొప్ప విషయం అని అన్నారు. దాసరి కుటుంబం లాంటివారు గ్రామానికి ఒక్కరు ఉన్న చాలు అని, అభివృద్ధి విషయంలో డోకా ఉండదని, ప్రభుత్వం తరపునుంచి వారికి ఏమి కావాలన్నా నేను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. గంగారం పరిసర ప్రాంతాలలో ఉండే రామనగరం,యుపిఎస్ పాఠశాల,గంగారం, గోవిందపురం పాఠశాలలో చిన్నారులు కింద కూర్చొని చదువుకుంటున్నారని, మధుబాబు దృష్టికి తీసుకెళ్లగా,వారికి బల్లలు కావాలని శాసన సభ్యురాలు కోరగా,10 రోజుల్లో వారికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేపిస్తానని అందరం ముందు అభయం ఇచ్చారు. పాఠశాలలో గ్రీన్ బోర్డ్,పెయింటింగ్ పరిశుభ్రతపై దృష్టి పెట్టి గంగారాన్ని బంగారం లాగా మార్చిన ఘనత దాసరి కుటుంబానిదేనని కొనియాడారు. చిన్ననాటి నుండి గ్రామానికి ఏమి కావాలన్నా దాసరి కుటుంబం వెనకాడ లేదని, అలాంటి గంగారం గ్రామంలో పుట్టటం ప్రజలు అదృష్టమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అసెంబ్లీలో తీర్మానించారని, త్వరలో బ్రేక్ఫాస్ట్ ఏర్పాటు చేస్తారని, 25 రకాల కిట్లతో విద్యార్థులకు బెల్టు,షూస్, టై వంటి వి విద్యార్థులకు అందిస్తున్నారని, మధ్యాహ్నం సన్న బియ్యంతో భోజనం ఏర్పాటు చేస్తున్నారని, డైట్, కాస్మోటిక్ చార్జీలు డబల్ చేసిన ఘనత రేవంత్ రెడ్డి దేనని, విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో కాకుండా, ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఎంఈఓ రాజేశ్వరరావు సేవలు అమోఘమని ఎన్రోల్మెంట్,పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలోని సత్తుపల్లి ముందంజలో ఉన్నదని మెచ్చుకున్నారు. స్వార్థపూరిత రోజుల్లో ఒకరికి సహాయం చేయాలి గాని,ద్రోహం చేయకూడదని, నీవు ఒకరికి సహాయం చేస్తే వాళ్ళు ఇంకొకరికి సహాయం చేస్తారని



సూచించారు. అభివృద్ధి విషయాలు ఎవరికి ఎటువంటి ఇబ్బంది అయినా,ఏమి కావాలన్నా ఎల్లప్పుడూ మా తలుపులు తెరిచే ఉంటాయని అభివృద్ధి విషయానికి ముందుంటామని సేవా కార్యక్రమాలకి వెనకాడమని,ఎటువంటి ఇబ్బంది ఉన్న సంప్రదించవచ్చని అన్నారు. భారీ కేక్ కట్ చేసి చిట్టి నాయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని,భగవంతుడు అష్టైశ్వర్యాలు అందజేసి, ముందు,ముందు ఇంకా సేవలు చేయాలని, కీర్తి ప్రతిష్టలు పెంచుకోవాలని అన్నారు. మధుబాబు కూడా మరింత సేవలు చేసి వారసత్వం అడుగుజాడలో నిల్చుని, ఎంతోమందికి గంగారం ప్రాంతానికి నిలువెత్తు నిదర్శనం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, ఎంపీ ఓ జోష్ణ దేవి, ప్రధానోపాధ్యాయులు శైల కుమారి, జయరాజు, నాగమణి, పంచాయతీ సెక్రటరీ రవి, సర్పంచ్ కాకర్ల రేవతి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గంగారం గ్రామ కమిటీ అధ్యక్షుడు కావేటి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు,మధుబాబు యూత్ సభ్యులు, చిన్నారులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్రగుంట ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్

☆ వైద్య సేవలు, రికార్డులు, మందుల నిల్వల పరిశీలన
☆ ఆశా కార్యకర్తలకు తల్లిపాలు, వ్యాధి నివారణపై దిశానిర్దేశం

**ంఅన్నపురెడ్డిపల్లి, జూలై 7 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు, ప్రయోగశాల, మందుల నిల్వలు, టీకాల భద్రత ఏర్పాట్లు, సంబంధిత రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో నవజాత శిశువులకు తల్లిపాల




ప్రాముఖ్యతపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో నిల్వ నీరు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే గుండె పునరుద్ధరణ విధానంపై ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాంప్రసాద్, డాక్టర్ మనోజ్, వాణి, ఎస్తేరు రాణి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## చర్ల పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తల సమావేశం

☆ హాజరైన డిప్యూటీ కలెక్టర్ మురళి



**చర్ల, జూలై 07:( ప్రజా జ్యోతి ):** చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ ఎం. మురళి ముఖ్య అతిథిగా హాజరై ఆశా కార్యకర్తల విధులు వారు ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఎం. మురళి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారని ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల సంరక్షణలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. మొదటిసారి గర్భం దాల్చిన మహిళలకు ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, ప్రసవానంతర జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ తల్లి తర్వాత తల్లిలా అండగా నిలుస్తున్నారని అన్నారు .ఆశా కార్యకర్తలు సేవాభావంతో విధులు నిర్వర్తించాలని ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ ఓర్పు సహనంతో ఆరోగ్య సేవలను అందించాలని సూచించారు. వారు ధరించే తెల్లని దుస్తులు సేవా తత్వానికి ప్రతీకగా నిలుస్తాయని మదర్ థెరిస్సా స్ఫూర్తితో ప్రతి కుటుంబానికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు.సమావేశం అనంతరం ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, వార్డులు, చికిత్స గదులను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా నిర్వహించాలని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హారిక, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాలిపేరు ప్రాజెక్టు గేట్లు మూసివేత



**చర్ల, జూలై 07:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలోని తాలిపేరు మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల నాటికి ప్రాజెక్టుకు సంబంధించిన నీటి మట్టం, నిల్వ సామర్థ్యం వివరాలను ప్రాజెక్టు అధికారులు వెల్లడిస్తూ ప్రస్తుతం ప్రాజెక్టు గేట్లు అన్నీ మూసి ఉంచారు అని ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం (ఎఫ్ఆర్ఎల్) 74.00 మీటర్లు కాగా, మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 730.00 మిలియన్ క్యూబిక్ అడుగులు (ఎంసీఎఫ్‌టీ)గా ఉంది అని ప్రాజెక్టు క్రెస్ట్ లెవల్ 69.00 మీటర్లుగా నిర్ణయించారు.ప్రస్తుతం ప్రాజెక్టులో నీటి మట్టం 69.43 మీటర్లుగా నమోదైంది అని అలాగే ప్రస్తుత నీటి నిల్వ 182.71 మిలియన్ క్యూబిక్ అడుగులు (ఎంసీఎఫ్‌టీ)గా ఉంది అని ఎగువ ప్రాంతాల నుంచి సెకనుకు 1,208 క్యూబిక్ అడుగుల (క్యూసెక్కులు) వరద నీరు ప్రాజెక్టులోకి చేరుతోంది అని అన్నారు.ప్రస్తుతం నీటి మట్టం పూర్తిస్థాయి నీటి మట్టానికి దిగువన ఉండటంతో ప్రాజెక్టు గేట్లను తెరవాల్సిన అవసరం ఏర్పడలేదు అని దీంతో గేట్లన్నింటినీ మూసివేసి అధికారులు నీటి నిల్వను పర్యవేక్షిస్తున్నారు అని అన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## ఘనంగా శీతల భవాని పండుగ





**గుండాల జులై 7 ప్రజాజ్యోతి** వర్షం కురియాలి పాడి పంటలు పండాలి అంటూ బంజారాలు శీతల భవాని పండుగను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని రోళ్ల గడ్డ తండా, నర్సాపురం తండా, గుండాల తండా లోని బంజారా మహిళలు, పురుషులు వేడుకలను నిర్వహించారు. మహిళలు ఏడు రకాల వంటలు తయారుచేసి తలపై పెట్టుకుని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా గ్రామ పొలిమేరలో ప్రతిష్టించిన కులదైవాలను కొలుస్తూ నైవేద్యం సమర్పించారు. ఆయా తండా పొలిమేరలో పండుగను ఘనంగా నిర్వహిస్తూ పోతురాజు వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా తండా నాయకులు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాచారం గ్రామంలో ఆయిల్‌పామ్ తోటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, జూలై 07(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం బాచారం గ్రామ పరిధిలో గల కేరెల్లి గ్రామానికి చెందిన రైతు నర్సింహా రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను మంగళవారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. నర్సింహా రెడ్డి తన 6 ఎకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్‌పామ్ పంటను






సాగు చేస్తున్నాడు. జాతీయ తినదగిన నూనెల మిషన్–ఆయిల్‌పామ్ (ఎన్‌ఎంఈఓ- ఒపి) పథకం కింద ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్‌పామ్ మొక్కలతో పాటు డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం అందించబడింది. ఈ సందర్భంగా తోటను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పంట పురోగతి, మొక్కల పెరుగుదల, డ్రిప్ ఇరిగేషన్ నిర్వహణపై రైతుతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఆయిల్‌పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంటగా పేర్కొన్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు ఉద్యాన శాఖ అధికారులు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్, మండల స్థాయి అధికారులు, ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ వేగవంతానికి పోలింగ్ బూత్‌ల వద్ద హెల్ప్‌డెస్క్‌లు

### నేటి నుండి ప్రత్యేక ఏర్పాట్లు
### ఓటర్లకు తహసీల్దార్ పి. వేణుగోపాల్ విజ్ఞప్తి



రంగారెడ్డి జూలై 7 (ప్రజా జ్యోతి) ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమాన్ని వేగవంతం చేయడంతో పాటు ఓటర్లకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు రేపటి నుంచి నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.ఈ హెల్ప్‌డెస్క్‌ల ద్వారా ఓటర్లు తమ ఓటరు జాబితా వివరాలను పరిశీలించుకోవడం, అవసరమైన దరఖాస్తులను నింపడం, సంబంధిత పత్రాలను సమర్పించడం, ఓటరు జాబితాకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకోవడం వంటి సేవలను ఒకే చోట పొందే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రత్యేకించి వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు మరియు ఇతర ఓటర్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రం వద్దే సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి హెల్ప్‌డెస్క్ వద్ద సంబంధిత బీఎల్‌వోలు అందుబాటులో ఉండి దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, అవసరమైన సూచనలు అందిస్తారని వెల్లడించారు.

సర్ ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకుండా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటర్లు తమ ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, నివాస ధ్రువీకరణ పత్రాలు లేదా అవసరమైన ఇతర పత్రాలతో పోలింగ్ బూత్‌కు వచ్చి హెల్ప్‌డెస్క్ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌వోలు పరస్పర సహకారంతో సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని తహసీల్దార్ వేణుగోపాల్ కోరారు.

## ప్రధాని మోడీకి అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి..

బలోపేతం చేయడంలో మోదీ అందించిన విశేష కృషికి గుర్తింపుగా ఇండోనేసియా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఈ అత్యున్నత పురస్కారాన్ని అధికారికంగా ప్రకటించారు. భారత్–ఇండోనేసియా దేశాల మధ్య చారిత్రక బంధాన్ని కొత్త శిఖరాలకు చేర్చడంలో ప్రధాని మోదీ పోషించిన పాత్రను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల) ప్రయోజనాల కోసం, ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో శాంతి భద్రతల కోసం భారత్ అందిస్తున్న సహకారం అమోఘమైనదని ఆయన ప్రశంసించారు.



## విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్

**వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందించాలి**

**ఇంటర్మీడియట్ కళాశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి**

**ఇంటర్మీడియేట్ విద్య, మౌళిక వసతుల అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలోని ప్రతి ఇంటర్మీడియట్ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్,ఇంటర్మీడియట్ విద్యాశాఖ పనితీరు, విద్యా ఫలితాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణ, వచ్చే విద్యా సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనుల పురోగతి, ప్రైవేట్ జూనియర్ కళాశాలల అనుమతు లపై సమీక్షించగా, మెరుగుదల పరీక్షల అనంతరం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 72 శాతం,ద్వితీయ సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులు వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఏస్ మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించని విద్యార్థులపై సమగ్ర విశ్లేషణ చేపట్టి, కారణాలను గుర్తించాలని, ముఖ్యంగా ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉంటున్నారో గుర్తించి ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో అధ్యాపకుల కొరత లేదని, అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్ధవంతంగా వినియోగించి వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ను తప్పనిసరిగా అమలు చేయాలని, తరచూ గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని ఆదేశించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కాకపోతే మంచి ఫలితాలు ఆశించలేమని అన్నారు.నవంబర్ నాటికి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రతి విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నాడో విశ్లేషించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సిలబస్, పరీక్షా విధానంలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని బోధన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులపై జూనియర్ లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధతో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులకు రూ. 2.96 కోట్లు మంజూరయ్యా



యని, అందులో రూ. 2.26 కోట్లు కళాశాలల ఖాతాలకు విడుదల కాగా ఇప్పటివరకు రూ.1.59 కోట్లు వినియోగించినట్లు తెలిపారు.పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ రికార్డులు, వినియోగ ధృవీకరణ పత్రాలు సకాలంలో సమర్పిస్తే మిగిలిన నిధులు విడుదలవుతాయని చెప్పారు. నిర్మాణ పనులను సామర్థ్యం కలిగిన కాంట్రాక్టర్లకే అప్పగించాలని, అనవసర జాప్యాలకు అవకాశం ఇవ్వవద్దని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన కళాశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని,పనులు ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.అనుబంధ గుర్తింపు, అవసరమైన అనుమతులు లేకుండా ఏ ప్రైవేట్ జూనియర్ కళాశాల కూడా నిర్వహించ రాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలాడేందుకు అవకాశం ఇవ్వబోమన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి, లోపాలను సరిదిద్దుకునేందుకు ఒక నెల గడువు ఇవ్వాలని ఆదేశించారు.ప్రతి కళాశాలలో శాశ్వత ప్రయోగ శాలలు, అవసరమైన మౌళిక సదుపాయాలు తప్పని సరిగా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు, ఇంజినీరింగ్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని బయట పెట్టండి పారితోషాలు పొందండి

### బడా బాబుల బాగోతాలు బట్టబయలు చేయడమే పత్రికల ఏకైక లక్ష్యం!

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మంచిగా, ధర్మంగా ఉండే ప్రజా పక్షపాత పత్రికలను, జర్నలిస్టులను సమాజంలో ఎవరూ పట్టించుకోరు. అదే ఎవరిదైనా అవినీతిని, అక్రమాలను సాక్ష్యాలతో సహా బయట పెడితేనే మీకు గుర్తింపు వస్తుంది, అప్పుడే మేము మీకు సహకరిస్తాం..." 



అంటూ కొందరు సమాజంలో పెద్దమనుషులుగా చలామణి అవుతున్న బడాబాబులు సవాల్ విసురుతున్నారు. సమాజంలో అత్యంత కీలకమైన రంగాలుగా భావించే విద్య, వైద్యం, ఆరోగ్యం, రాజకీయం,కార్పొరేట్ బిజినెస్ రంగాలలో తిష్టవేసి, వ్యవస్థలను అడ్డుపెట్టుకుని కోట్లకు పడగలెత్తిన కొందరు అవినీతి పరులు విసిరిన సవాల్‌ను చిన్న చూపు చూస్తున్న విలేకరుల బృందం అత్యంత సీరియస్‌గా స్వీకరించింది.బడా బాబుల ఓపెన్ ఛాలెంజ్ "మా బొక్కలను (అవినీతి అక్రమాలను) ధైర్యం ఉంటే బయట పెట్టండి.. మీరు అనుకున్న ప్రజాదరణను, జర్నలిజం సత్తాను సాధించండి.. ఇదే మీకు మా ఛాలెంజ్" అంటూ కొందరు అహంకారంతో మాట్లాడుతున్నారు.ధర్మంగా ఉంటే చేతగానితనంగా చూసే ఈ సమాజంలో,అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించడమే జర్నలిజం నిజమైన వృత్తిధర్మం అని కొందరు పై చిన్నచూపు చూస్తున్న విలేకరులు బృందం నమ్ముతోంది. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలవాల్సిన మీడియా.. కేవలం ప్రెస్ నోట్లకు,అధికారిక ప్రకటనలకే పరిమితం కాకుండా, నిగూఢంగా దాగి ఉన్న నిజాలను వెలికితీయాల్సిన సమయం ఆసన్నమైందని విలేకరుల బృందం స్పష్టం చేస్తోంది.విద్య, వైద్య రంగాల్లో దోపిడీపై ప్రత్యేక నిఘా ఈ రోజు సమాజంలో సామాన్యుడికి అందుబాటులో ఉండాల్సిన విద్య, వైద్య రంగాలు కొందరు బడా వ్యాపారవేత్తల,రాజకీయ నాయకుల చేతుల్లో చిక్కి వ్యాపార వస్తువులుగా మారిపోయాయి. చదువుల పేరిట కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ, అడ్మిషన్ల అక్రమాలు ఒకవైపైతే..ప్రాణాలు కాపాడాల్సిన వైద్య రంగంలో కార్పొరేట్ ఆసుపత్రులు,స్కానింగ్ సెంటర్లు, ఫార్మా మాఫియాలు సామాన్యుడి రక్తాన్ని జుర్రుకుంటున్నాయి. ఉచితంగా,నాణ్యంగా అందాల్సిన ప్రజా ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి కోట్ల రూపాయలు గడిస్తున్న సదరు బడా బాబుల ఇళ్లకు, వ్యాపార సామ్రాజ్యాలకు ఉన్న లొసుగులను, వారి వెనుక ఉన్న అదృశ్య హస్తాలను ఒక్కొక్కటిగా లాగడానికి విలేకరుల బృందం ప్రణాళిక సిద్ధం చేసింది.రాజకీయ, బిజినెస్ రంగాల అక్రమ దందా రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకుని,వ్యాపార సామ్రాజ్యాలను విస్తరిస్తూ, పన్నుల ఎగవేతకు పాల్పడుతూ, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న కబంద హస్తాల అసలు రంగును సమాజం ముందు ఉంచబోతున్నాం. ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతూ బ్యాక్‌డోర్ బిజినెస్‌లు నడుపుతున్న కొందరి పూర్తి చిట్టా ఉన్నది.మరికొందరి చిట్టా స్వీకరించడానికి విలేకరుల బృందం సిద్ధంగా ఉంది. అభివృద్ధి పేరిట జరుగుతున్న కాంట్రాక్టుల అవినీతి, పర్సంటేజీల పంపకాలు,నాణ్యతా లోపాలను సాక్ష్యాధారాలతో సహా నిలదీసేందుకు విలేకరులు క్షేత్రస్థాయి పరిశోధనలు ప్రారంభించారు.

### కడియంపై క్రమశిక్షణ చర్య
## తీసుకోవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

కడియం శ్రీహరి కమిషనర్ ఆఫీస్‌లో అధికారిక సమీక్షా సమావేశం నిర్వహించారని ఆమె ఫిర్యాదు చేశారు. మాస్టర్ ప్లాన్లు, శాఖాపరమైన నివేదికలపై ఆదేశాలు జారీ చేయడం మంత్రి పరిధిలోని అంశమని, అలాంటప్పుడు ఒక ఎమ్మెల్యే దేవాదాయ శాఖ అధికారులను పిలిచి ఎలా ఆదేశిస్తారని సురేఖ ప్రశ్నించారు. కడియం శ్రీహరి చర్య ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో అనుచిత సంప్రదాయానికి నాంది అని, ఇది కేవలం పరిపాలనా లోపం మాత్రమే కాదని, ఒక శాఖా మంత్రి అధికారాలను బహిరంగంగా ప్రశ్నించే కుట్ర అని ఆమె లేఖలో మండిపడ్డారు. గతంలోనూ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలను రెచ్చగొట్టి తనపై కడియం శ్రీహరి దుష్ప్రచారం చేశారని కొండా సురేఖ ఆరోపించారు. ఇప్పుడు కూడా ఉద్దేశపూర్వకంగానే తన్ను నిర్లక్ష్యం చేస్తూ ఆయన తీసుకుంటున్న ఇలాంటి చర్యల వల్ల దేవాదాయ శాఖ అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయం నెలకొందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రభుత్వ నిబంధనలను, మంత్రి అధికారాలను అతిక్రమించిన కడియం శ్రీహరిపై పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాజ్యాధికారంతోనే విశ్వకర్మల మనుగడ

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఎన్నికల్లో కేవలం రెండు శాతం ఓట్లే అధికారాన్ని తారుమారు చేస్తున్న తరుణంలో రాష్ట్ర జనాభాలో 4–5 శాతం ఉండే విశ్వబ్రాహ్మణులు ఎన్నికల్లో కీలకంగా మారతారని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ తొలి శాసనసభాపతి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు తంగెళ్లపల్లి రవి హాజరై... విశ్వబ్రాహ్మణుల కులం గుర్తింపు, ఐక్యత గురించి మాట్లాడారు. గ్లోబల్ విశ్వకర్మ ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధి చైతన్య కూడా పాల్గొని... తన సామాజిక వర్గం అభ్యున్నతికి తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో భాగంగా ముఖ్యమైన ఎజెండాగా ఆరు తీర్మానాలను ప్రవేశపెట్టి, ఆమోదించుకున్నారు. ఇందులో ప్రధాన తీర్మానంగా ఐదు వృత్తులైనా... ఒక్కటే కులం... అదే విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణుల కులం అని చాటిచెప్పారు. విశ్వకర్మల వృత్తులను భావితరాలకు చాటిచెప్పేందుకు మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని, వృత్తులను పరిరక్షించాలని, ఆర్థికంగా అండగా నిలవాలని తీర్మానాలు ఆమోదించారు. చివరగా తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. పాలకులు తమ తప్పులను సరిదిద్దుకోని పక్షంలో, పోరాటానికి సన్నద్ధమవ్వాలని, న్యాయమైన డిమాండ్ల సాధనకు రాజకీయ నాయకులను, ప్రభుత్వాన్ని కలిసి ఒత్తిడి చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగించిన వక్తలంతా ముక్తకంఠంతో నినదించారు. వచ్చేనెలలో మూడో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. సమావేశంలో జర్నలిస్ట్ మరియు పారిశ్రామిక వేత్త దేవరకొండ కాళిదాస్, విశ్వకర్మ వేదిక వ్యవస్థాపకులు ఆడ్లూరి రవీంద్రా చారి, రచయితల సంఘం నుంచి గాజోజు నాగభూషణం, కుందారం గణేశాచారి, ఉపేంద్రాచారి, దుబ్బాక కిషన్‌రావు, ప్రముఖ ఆంకోలాజిస్ట్ డాక్టర్ చింతమడక సాయిరాం, వేదాస్ అధ్యక్షుడు కుమారస్వామి, సదాశ్రీ తదితరులు పాల్గొని విశ్వబ్రాహ్మణులు ఐక్యమత్యం కావాలన్నారు.

### ప్రజలకు మెరుగైన సేవలందించడమే
## ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

భవనాల నిర్మాణాలపై మంగళవారం నాడు అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలివిడతలో అ÷–దదె భవనాలు,



శిథిలావస్థలో ఉన్న 107 తహసీల్దార్ కార్యాలయాలు, 10 ఆర్డీవో కార్యాలయాలకు 263 కోట్ల రూపాయిలతో అలాగే స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి రూ.97 కోట్ల రూపాయిలతో 48 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో డీఐజీ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మొత్తం భవనాల కోసం రెండు విభాగాలకు సంబంధించి 360 కోట్ల రూపాయిలతో పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సౌకర్యాలతో నిర్మించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేలా రూపొందిస్తామని చెప్పారు. వీటి నిర్మాణ బాధ్యతను తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అ÷–దదె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. హౌసింగ్ అధికారులు జిల్లా స్థాయిలో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని కొత్త భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి నిర్మాణ పనులను వేగంగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సేవలందించే కార్యాలయాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మించబడతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 13 క్లస్టర్లుగా విభజించి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఐదు సంవత్సరాల నిర్వహణా బాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని ఇప్పటికే నాలుగు ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలకు శంకుస్థాపన చేయగా నిర్మాణపనులు చురుగ్గా సాగుతున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967